ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శనివారం 24, ఫిబ్రవరి 2024 16 పేజీలు






వెళ్లొస్తాం అమ్మ దీవించమ్మ






వివరాలు 2 లో..






# మేడారం జాతర... మహాద్భుతం

-ముక్కోటి భక్తులకు వరాలిచ్చిన వనదేవతలు
-తనివి తీరా మొక్కులు చెల్లించుకున్న కోట్లాదిమంది భక్తులు
-భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు
-గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క, సారలమ్మ గోవిందరాజు, పగిడిద్దరాజు
వన దేవతలను దర్శించుకున్న కోటి మందికి పైగా భక్తులు
తల్లి ఆగమనం కోసం రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం
సమ్మక్క పాదాలు తాకిన పుణ్యజలాలు
-విశ్రాంతి దశలో మేడారం కన్నెపెల్లి పూజారులు
-మొక్కులిచ్చి గమ్యస్థానాలకు భక్తులు తిరుగు ప్రయాణం
-నేడే వన దేవతలు వనప్రవేశం

సమ్మక్క సన్నిధిలో ప్రముఖులు
వన దేవతల సన్నిధిలో ముఖ్యమంత్రి
మొక్కులు చెల్లించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి
ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రముఖుల రాక
ఆహ్వానం పలికిన మంత్రులు
సీతక్క, సుధీర్‌బాబు, సురేఖ
సీఎం వెంట మంత్రి పొంగులేటి
బంగారం మొక్కు సమర్పించుకున్న గవర్నర్, ముఖ్యమంత్రి

మేడారం, ప్రభాతవార్త :

తెలంగాణ కుంభమేళాగా పేరు గాంచిన మేడారం జాతర మహాద్భుతంగా సాగుతోంది. గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులను ముక్కోటి భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. తల్లి ఆగ మనం కోసం రెండున్నర కిలో మీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం పలికారు. శుక్రవారం వన దేవతలను సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి అర్జున్ ముండా, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ప్రముఖులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

వెళ్ళొస్తాం అమ్మ .. దీవించవమ్మ అని లక్షలాది మంది భక్తులు దేవతలకు మొక్కులు సమర్పించారు. ఈ నెల 21 నుండి ప్రారంభమైన మహాజాతరకు తల్లుల రాక కోసం

బెల్లం పాకం పోసి పొర్లు దండాలతో స్వాగతం


16వ పేజీలో...




## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- వైద్యులు, సిబ్బంది తీరుపై కలెక్టర్ ఆగ్రహం

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 – ప్రభాతవార్త:

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు శుభవార్త!




16 లో..


ప్రభాతవార్త ప్రతినిధి, భద్రాద్రికొత్తగూడెం :

వార్త కథనాలకు ప్రభుత్వ స్పందన

-ఎట్టకేలకు కొలిక్కివచ్చిన నర్సింగ్ విద్యార్థుల సీట్ల భర్తీ
-భర్తీల నిబంధనలను సడలించిన రాష్ట్ర ప్రభుత్వం
-ఊపిరి పీల్చుకున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులు
-గ్రామీణ, ప్రాంతీయ, పేద విద్యార్థులకు ప్రభుత్వ సహకారం
-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి విద్యార్థుల ధన్యవాదాల వెల్లువ

# మేడారం జాతర.. మహాద్భుతం

(మొదటి పేజీ తరువాయి..)

భక్తులు ఎదురుచూశారు. బుధ, గురు రోజుల్లో దేవతలు గమ్యస్థానాల నుండి గద్దెలకు చేరుకున్నారు. మేడారంలో సమ్మక్క పూజారులు, కన్నెపెల్లిలో సారలమ్మ పూజారులు కొలువు దీరిన ప్రదేశాల నుండి డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు చేసి గద్దెలపై ప్రతిష్ఠ చేశారు. ఈ క్రమంలో కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలకు వరాలిచ్చి దీవెనలు అందించారు. ఎంతో ఆతృతగా ఎదురుచూసిన దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకున్నారు. బస్సుల్లో తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి కాలినడకన జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెలపై మొక్కుల రూపంలో అనుకున్నది సమర్పించారు. బంగారు ఆభరణాలు, నగలు పొరుగు దేశాలకు చెందిన కరెన్సీ నోట్లను పర్యాటకులు హుండీలలో వేశారు.

-జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు

జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు చేశారు. భక్తులు స్నానాలు చేసేందుకు లక్నవరం నీటిని రెండు రోజులకు ముందు గాను జంపన్నవాగులోకి వదిలారు. మంత్రులు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, తాడ్వాయి తహసిల్దార్ తోట రవీందర్ నీటిని విడుదల చేశారు. ఇదిలా ఉండగా నీటి పారుదల శాఖ అధికారులు భక్తులు స్నానాల కోసం దారి పొడుగునా రెండు వైపులా నల్లాలను ఏర్పాటు చేశారు. నల్లాల కింద భక్తులు పుణ్యస్నానాలు చేసి పులకరించిపోయారు. హైమాస్ లైట్ల వెలుతురులో భక్తులు స్నానాలు చేస్తుండగా ఆకాశంలో నక్షత్రాలు మిలమిల మెరిసిన చందంగా వెలుతురు వెరజిమ్మింది. దేవతల లోకంలో దేవతలు అవతరించిన చందంగా భక్తుల స్నానాలు సాగాయి.

-విశ్రాంతి దశలో మేడారం, కన్నెపెల్లి పూజారులు

రెండు రోజుల పాటు పూజార్ల కొలువులో ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి నుండి గద్దెలకు, గద్దెల స్వస్థలానికి తిరుగు ప్రయాణం చేసిన పూజార్లంతా అలసి పోయారు. బుధ, గురు రెండు రోజుల పాటు దేవతల కొలువులో ఉన్నందున శుక్రవారం రోజంతా విశ్రాంతి తీసుకుంటున్నారు. మూడవ రోజు అయిన శనివారం రోజు మళ్ళీ పూజారులు దేవతల కొలువుకు చేరుకుంటారు. మేడారం, కన్నెపెల్లి గ్రామాలలో పూజార్లతో పాటు పూజార్ల ఇండ్ల నుండి మహిళలు సైతం ఉపవాస దీక్షలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సిద్దబోయిన మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన స్వామి, సిద్దబోయిన వెంకటేష్, సిద్దబోయిన సుధాకర్, బోజారావు, జనార్దన్, ఆలయ ప్రధాన అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

-నేడే సమ్మక్క సారలమ్మ దేవతలు వనప్రవేశం

గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నతో పాటు నలుగురిని శనివారం సాయంత్రం గద్దెలపై నుండి పూజారులు గమ్యస్థానాలకు చేరుస్తారు. డోలు వాయిద్యాలతో పోలీసు బందోబస్తు నడుమ 7.30 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటారు. దీంతో వన ప్రవేశ కార్యక్రమం ముగుస్తుంది.

వనదేవతలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకున్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల సుధీర్‌బాబు మంత్రి కొండా సురేఖతో పాటు అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వనదేవతలను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని మొక్కుగా సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మేడారంలో జరుగుతున్న కుంభమేళాకు వచ్చి వనదేవతలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రితోపాటు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా శుక్రవారం మేడారం మహాజాతరలో పాల్గొన్నారు. గవర్నర్ వనదేవతలను సందర్శించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడారం మహాజాతరలో గవర్నర్ హోదాలో మూడో సారి పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. గిరిజన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా జరిగే జాతర సందర్భంగా దేశంలో గిరిజనులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్‌కు రాష్ట్ర మంత్రులు, అధికారులు స్వాగతం పలికారు.

## వేరువేరు ఘటనల్లో ఇద్దరు యువకులు మృతి

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 – ప్రభాతవార్త:** మండలంలో శుక్రవారం వేరువేరు సంఘటనల్లో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని గడ్డిగుట్ట సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లిన యువకుడు వాగులో స్నానం చేసేందుకు వాగులోకి దిగిన వినోదుల శ్రావణ్ (22) గురువారం జాతరకు వచ్చి స్నానానికి దిగాడు. దిగిన ప్రాంతం లోతుగా ఉండటంతో నీటిలో మునిగిపోయాడు. గురువారం నుంచి పోలీస్ శాఖ, స్థానికులు వినోద్‌ని వెతికే ప్రయత్నం చేశారు. శుక్రవారం ఉదయం వినోద్ వాగులో విగతజీవిగా కనిపించాడు. మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ





ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

అలాగే మండలంలోని తోకబందాల పంచాయతీకి చెందిన గొప్ప చలపతి (20) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆయన మృతి చెంది ఉన్న పరిసర ప్రాంతంలో మందుబాటిళ్లు పడి ఉన్నాయి. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పార్టీలకతీతంగా అభివృద్ధి

**రేజర్లని దత్తత తీసుకుంటా**

**మూడున్నర కోట్ల పనులకు శంకుస్థాపన**

**ఎంఎల్ఎ రాగమయి**

**సత్తుపల్లి-ప్రభాతవార్త**

పార్టీలకతీతంగా రేజర్ల గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని, ఎంఎల్ఎ డాక్టర్ రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మండలం రేజర్లలో రూ.3.50కోట్ల అంచనా వ్యయంతో సిసి రహదారులు, డ్రెయిన్స్, ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేసి, తదుపరి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలనూ ముఖ్యమంత్రి రేవంత్ దశలవారీగా, అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు కోరిన విధంగానే తాము పరిపాలన అందిస్తామని, ప్రజలంతా ఐక్యంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని, కోరారు. రేజర్ల గ్రామాన్ని తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.8.50 అంచనా వ్యయంతో శుక్రవారం రాగమయి సిసి రోడ్లకు శ కుస్థాపన చేశారు. ఇక్కడ ఇంతకుముందు అసలు అభివృద్ధే లేదని, ముఖ్యమంత్రి పాలనలో అన్నిగ్రామాలూ అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ఎన్నికల వాగ్దానాలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, దామోదరరెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ తోట.సుజనారాణి, ఎంపిపి దొడ్డాహైమావతి, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డిఈఈ వెంకటేశ్వరరావు, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## పికెపల్లి దర్గాలో మాజి మంత్రి ప్రత్యేక ప్రార్ధనలు

**చింతపల్లి, 23ఫిబ్రవరి, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పికె మల్లేపల్లి గ్రామంలో హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దర్గా కమిటి ఆహ్వానం మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పుష్పలీల శుక్రవారం దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కమిటి నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. దర్గా ఉత్సవాలు చేపట్టడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. గతంలో తాను పలు మార్లు దర్గాను దర్శించుకోవడం జరిగిందన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కమిటి నిర్వాహకులు కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారిని అభినందించారు. దర్గా అభివృద్ధికి ముందుముందు తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి నిర్వాహకులు కెవిఎస్ రాజు, దర్గా ముత్తవల్లి మొహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ షరీఫ్, నిరంజన్, సులేమాన్, కొతతన తిరుమల్ రావులతోపాటు గ్రామ పెద్దలు, మాజి సర్పంచులు, ఎంపిటిసిలు, భక్తులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



**చందూరు, రూరల్, 23ఫిబ్రవరి, ప్రభాతవార్త**

బొమ్మరబోయిన మల్లయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా మండలంలోని కస్లాల గ్రామంలో యశోధ ఆసుపత్రి మలక్ పేట వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినం దనీయం అని ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు, ఎస్ఐ సురేష్‌లు అన్నారు. శుక్రవారం ఈ వైద్యశిబిరాన్ని మల్లయ్య సతీమణి బొమ్మరబోయిన జయమ్మ ప్రారంభిం చగా, డాక్టర్ రాజు, ఎస్ఐ సురేష్, ఆర్ఐ మధు, ఎంపిడిఓ షఫీలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మల్లయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో గుండె, కళ్ళు, గైనిక్, జనరల్, దంత, ఎముకల వ్యాధులకు సంబందించిన వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ యశోధ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న మల్లయ్య కుటుంబ సభ్యులు సైదులు, ప్రేమలత, బొమ్మరబోయిన కేశవులు, నాగార్జున ,రమేష్, శ్రీనిక, రాజు పాల్గొన్నారు.


# ఆటో బోల్తా: 8 మందికి తీవ్ర గాయాలు...

## ఇద్దరి పరిస్థితి విషమం

*కల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి రైతు వేదిక వద్ద ఆటో పల్టీ కొట్టిన సంఘటనలో కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన రోజు వారీ కూలీలు ఆటోలో కూలీ పనులు నిమిత్తం వెళ్తుండగా శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం సంభవించి ఎనిమిది మందికి తీవ్రగాయాలు కాగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. రోజు వారీ





కూలీలు చేసుకునే వారు ఆటోలో పది మందికి మధిర రోడ్లో పోచారం గ్రామ శివారుకి వెళుతూ ఉండగా ద్విచక్ర వాహనం అతి వేగంతో టేకప్ చేయబోయి ప్రమాదవశాత్తు పల్టీ కొట్టి పొలాల్లోకి దూసుకెళ్ళిన ఆటోలో 10 మంది కూలీలు ఉన్నారు. వారిలో విషమంగా ఉన్న ఇద్దరినీ ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మరో 8 మందిని కల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

ఒక మహిళకు తలకు తీవ్ర గాయమై రక్తం విపరీతంగా కారడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

**ఎమ్మెల్యే పరామర్శలు...**

రోడ్డు ప్రమాదం గాయపడ్డ ఆటో కూలీలను



ఎమ్మెల్యే మట్టా రాగమయి ఫోన్‌లో పరామర్శించారు. మండల నాయకులకు ఫోన్ చేసి ఆసుపత్రిలో చేర్పించేలా చర్యలు తీసుకుని మెరుగైన వైద్యం అవసరం అయితే ఖమ్మం పంపించేలా చర్యలు తీసుకోవాలని అక్కడ



డాక్టర్లతో మాట్లాడుతానని ఎమ్మెల్యే వారికి సూచించారు.

# అబ్బురపరిచిన బట్టు సోదరుల అద్భుత కవిత్వాలు

### బట్టు వెంకన్న, బట్టు నాగేశ్వరరావుకు ఘన సత్కారం- మాతృభాష గొప్పతనాన్ని చాటి చెప్పిన వీఎన్ బ్రదర్స్

*కేంద్ర ప్రభుత్వం బంజారా భాషను గౌరవించాలి...- అంతరించిపోతున్న భాషలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది...*

*కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*

అంతరించిపోతున్న భాషలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ప్రముఖ ప్రజా కవులు భట్టు వెంకన్న, భట్టు నాగేశ్వరావులుశుక్రవారం పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం బంజారా భాషను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతర్జాతీయ





మాతృభాషా దినోత్సవ వేడుకల సందర్భంగా లయోలా కాలేజ్ విజయవాడ వేదికగా కేంద్ర సాహిత్య అకాడమీ మాతృభాష ప్రాధాన్యత, బంజారా భాషా గొప్పతనం గురించి అద్భుతంగా తమ కవిత్వాలు ద్వారా ఆవిష్కరించారు. వీఎన్ బ్రదర్స్ భట్టు వెంకన్న, భట్టు నాగేశ్వర్‌రావు భారతదేశంలో నివసించే 14కోట్ల బంజారా ప్రజల వేష భాష యాస ఒకటే ఉన్నప్పటికీ బంజారా భాషకు లిపి లేదని తమ కవిత్వంలో రూపంలో ఆవేదన వ్యక్తం చేశారు. బంజారా భాషకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చి బంజారా భాష గౌరవాన్ని



కాపాడాలని తమ కవిత్వంలో అద్భుంతంగా కేంద్ర ప్రభుత్వానికి సాహిత్య అకాడమీ వేదిక ద్వారా వివరించారు. వీఎన్ బ్రదర్స్ అధ్యక్షత వహించిన భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ....గిరిజనుల బడుగు బలహీన వర్గాలలో అంతరించిపోతున్న తమ భాషలను కాపాడాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాల మీద ఉందన్నారు. నిరుపేదలు పేదరికంలో ఉండి తమ పిల్లలకు చదువులకు దూరం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యాన్ని నింపాలనే తపన వారి కవిత్వంలో ఉట్టిపడింది. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం బలహీన ప్రజానీకానికి చేయూతనివ్వాలని కవిత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అడపిల్లలని అమ్ముకుంటున్నారని అన్నారు. గిరిజన బడగు బలహీన ప్రజానీకానికి తమ కవిత్వం ద్వారా చైతన్య అక్షర వారధి కట్టారు. భట్టు వెంకన్న, భట్టు నాగేశ్వరరావును సాహిత్య అకాడమీ రీజనల్ కార్యదర్శి షణ్ముఖనంద బెంగళూర్ విభాగం వారు ఘనంగా సత్కరించారు. ఈ కవి సమ్మేళనంలో తమిళనాడు రాజు కవి, ఆనందంరాజు, వసుమలి, కర్ణాటక రాష్ట్ర కవయిత్రి అక్షర వివిధ రాష్ట్రాల కవులు, కళాకారులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం హామీతో జర్నలిస్టుల హర్షం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

శుక్రవారం శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర పర్యటన సందర్భంగాఅమ్మవార్లను దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. మీడియా సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో తీపి కబురు అందించనుందని ప్రకటించిన నేపథ్యంలో జిల్లా జర్నలిస్టుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది.

# నేరాలు-దారుణాలు

## ఐద్వా నాయకురాలు రాయల పద్మ మృతి



*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

మండలంలోని మంగళగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు రాయల రామయ్య సతీమణి, ఐద్వా నాయకురాలు రాయల పద్మ (65) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. రాయల పద్మ మృతదేహాన్ని శుక్రవారం ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ సందర్శించి నివాళ్లర్పించారు. మంగళగూడెం ప్రాంతంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు, మహిళా సంఘం అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు పద్మ అని అన్నారు. మహిళా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర పద్మకు ఉందన్నారు. పద్మ కుటుంబానికి పార్టీ, ఐద్వా ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. పద్మ మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విచార వ్యక్తం చేసి కుటుంబ సభ్యులతో ఆస్ట్రేలియా నుంచి ఫోనులో సంతాపం తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు. పద్మ మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు మాదినేని రమేష్, బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, కొప్పుల రామయ్య, మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, పి.మోహన్‌రావు, కొప్పుల ఉపేందర్ జనార్ధన్‌రావు, నర్రా కిషన్, కాంగ్రెస్ నాయకులు కన్నెటి రవి, ఉపేందర్, సిపిఎం నాయకులు శ్రీనివాసరావు, కనకయ్య, వీరన్న, కృష్ణారెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, మద్ది వెంకట రెడ్డి, కరుణాకర్, ఆంటోని, చంద్రారెడ్డి, జోజి, సురేష్, నారాయణ, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్టా డ్రామా విజేతలకు అభినందనలు



*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

ఇటీవల ఉమ్మడి జిల్లా స్థాయిలో ఖమ్మంలో జరిగిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోషియేషన్ (ఎల్టా)డ్రామా పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి విజేతలైన కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం కొత్తగూడెం వికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ మహమూద్ పాషా అన్నపురెడ్డిపల్లి పాఠశాలనుసందర్శించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ నెల 26 న రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లోజరుగనున్న పోటీలలో కూడా పాల్గొంటున్న సందర్భంగా జిల్లాకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎల్టా జిల్లా ప్రెసిడెంట్ దస్తగిరి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలోపాల్గొన్న 300 మంది విద్యార్థులకు భోజనాలు వితరణ చేశారని, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వికేర్ యాజమాన్యానికికృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట ఎల్టా జిల్లా వైస్ ప్రెసిడెంట్ జహంగీర్, వికేర్ హాస్పటల్ డైరెక్టర్ రహీం, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:*

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మణుగూరు పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు మునిసిపాలిటీలోని బాపనకుంట గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల సత్యం(50) అనే వ్యక్తి బొగ్గుముఠా కార్మికునిగా పనిచేస్తున్నాడు. గత నాలుగురోజులుగా మద్యం తాగుతూ పనికి వెళ్లకపోవడంతో కుటుంబసభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురై శుక్రవారం ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## రేపు భద్రాచలంలో పర్యటించనున్న ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ

ఈ నెల 25వ తేదీన భద్రాచలం పట్టణంలో ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి పర్యటించనున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన ఛత్తీస్‌ఘడ్ బీజేపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి భద్రాచలం నందు మార్కెట్ యార్డ్‌లో జరిగే విజయసంకల్ప యాత్ర బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక బీజేపీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరం చేయగా స్థానిక ఏఎస్పీ పరితోష్ పంకజ్ సభ జరిగే స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. ఏఎస్పీ వెంట పట్టణ సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు శంకర్‌పై దాడి నియంత పోకడకు నిదర్శనం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

హైద్రాబాద్‌లోని వనస్థలిపురం దగ్గర కారు ఆపి మార్గమధ్యలో కొందరు దుండగులు జర్నలిస్టు శంకర్‌పై చేసిన దాడిని భద్రాచలం పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటూ పాశవిక దాడులు చేయడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. జర్నలిస్టు శంకర్‌పై హత్యాయత్నం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చశ్రారు. దాడులు, కేసులతో ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూడడం సర్కారు నియంత పోకడలకు నిదర్శనం అని దుయ్యబట్టారు. జర్నలిస్టు శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే మృతి పట్ల డా.తెల్లం దిగ్భ్రాంతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::

బీఆర్ఎస్ పార్టీకి చెందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యురాలు లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన రెండు అసెంబ్లీ సమావేశాల్లో తన పక్కనే కూర్చొన్నారని, చాలా చురుకైన యువతి అని, యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షిస్తున్న నేపథ్యంలో యువ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి గెలిచి అసెంబ్లీకి రావడం సంతోషించదగ్గ విషయమని, ఇటువంటి తరుణంలో ఆమె ఆకస్మికంగా మృతిచెందడం బాధాకరమని అన్నారు. లాస్య నందిత ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలనిఆకాంక్షించారు. తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. లాస్య నందిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను దుమ్ముగూడెం పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. చర్ల మండలం నుండి దుమ్ముగూడెం మండలం నల్లబెల్లి గ్రామం వైపు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌పై తరలిస్తుండగా దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టుకున్నారు. ఏటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగిద్దాం

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

సారపాక, ప్రభాతవార్త :

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ముందుకు సాగాలని బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం సారపాక గాంధీనగర్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి భోగ్ -భండారో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహరాజ్ చరిత్ర గురించి సేవాలాల్ సేన రాష్ట్ర కార్యనిర్వాహక అద్యక్షుడు బానోత్ హుస్సేన్‌నాయక్ క్లుప్తంగా వివరించారు. సేవాలాల్ మహరాజ్ చిన్నతనం నుండి సేవాగుణ సంపణ్ణుడని, దేశవ్యాప్తంగా ఉన్న 10 కోట్ల బంజారాలు ప్రతి ఏటా ఫిబ్రవరి 15 నుండి ఫిబ్రవరి 28 వరకు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. అనంతరం అతిథులు పాకాల దుర్గాప్రసాద్, కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ .. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం



అధికారికంగా నిర్వహించడం, అదే రోజు సెలవు దినంగా ప్రకటిస్తూ అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, ఒక బంజారా జాతిలో సామాన్యుడిగా పుట్టి అసామాన్యుడిగా ఎలా ఎదగాలో ఆచరించి అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. సేవాలాల్ మహరాజ్ ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని, ఆయన చేసిన ఆనాటి ఉద్యమ ఫలాలే ఈనాటి అబివృద్ధికి బాటలు వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిదులు గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, సానికొమ్ము శంకర్‌రెడ్డి, దుగ్గెంపూడి క్రిష్ణరెడ్డి, ముచ్వ వెంకటేశ్వరరావు (లడ్డా), మాజీ ఉప సర్పంచ్ పేరాల శ్రీను, తండా నాయక్, బీ.కిషన్‌నాయక్, బీ.భావ్‌సింగ్‌నాయక్, కార్బారి యల్.రాజు, మాజీ ఎంపీటీసీ బీ.భీమ్లానాయక్, గ్రామపెద్దలు ఎం.రాంజీ, జే.భద్రు, బీ.హనుమా నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు ఏ.వెంకన్న, జీ.రాంబాబు, బీ.కృష్ణ కుమార్, ఏ.కిషన్, జీ.భీమ, బీ.చిరంజీవి, బీ.రాయుడు, ఏ.రఘు, బీ.బాలకృష్ణ, శేఖర్, హరి, హేమ్లు, రమేష్, కిషన్, హాథీరాం, వెంకటరమణ, బీ.బచ్చు, కార్తీక్, భద్రు, నరేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో ప్రగతి విద్యార్థికి బహుమతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



గురువారం కొత్తగూ డెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్తాయి సైన్స్ టాలెంట్ టెస్టులో 120 పాఠశాలలు పాల్గొనగా స్థానిక ప్రగతి విద్యానికేతన్ విద్యార్థి తూము శ్రేయాన్ ద్వితీయ బహుమతి గెలుచుకుని ప్రగతి స్కూల్ కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు. ఈ సందర్భంగా ఉదయం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి అభినందించారు. ప్రశ్నాపత్రం ఎలా వచ్చింది, ఎటువంటి ప్రశ్నలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ముందుగా రిజెనా కాన్వెంట్ పాల్వంచ, సారపాక ప్రగతి స్కూల్ రెండు ప్రథమ స్థానంలో ఉండగా తరువాత నిర్వహించిన పరీక్షలో ప్రగతి స్కూల్ విద్యార్థి ద్వితీయ బహుమతి గెలుచుకున్నదని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి గవర్నమెంట్ వారు నిర్వహించే ప్రతి టాలెంట్ టెస్టులో పాల్గొనాలని, ఇటీవల జరిగిన సైన్స్ ఫెయిర్‌లో కూడా మన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి వెళ్ళారని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి మీరు చదివిన పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు, అలాగే మీ ఊరికి మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు స్వాతి, బయోలజీ ఉపాధ్యాయురాలు నాగమణిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు: తహసిల్దార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, క్రిమినల్ కేసులు ఉంటాయని బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుండి అక్రమ ఇసుక రవాణా చేసిన స్టాక్ పాయింట్‌లు పెట్టిన సీజ్ చేసి కేసు నమోదు చేయనున్నట్లుగా పేర్కొన్నారు. అనధికారికంగా ఉన్నటువంటి అక్రమ ఇసుక ర్యాంపులను త్వరలోనే అరికడతామని, తగిన చర్యలు తీసుకుంటామని, ఇసుక రవాణా చేసే వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలతో పాటు అధిక మొత్తంలో ఫైన్ కూడా విధించనున్నట్లు పేర్కొన్నారు. సామాన్యులకు అందుబాటులో ఇసుకను అందించేందుకు తగిన చర్యలు చేపట్టినట్టుగా పేర్కొన్నారు.



# కామ్రేడ్ పారెల్లి జానయ్య మృతికి సీపీయం నివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ పారెల్లి జానయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతదేహంపై పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ జానయ్యకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ .. కామ్రేడ్ జానయ్య మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని అన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి పార్టీ సీనియర్ నాయకులు బీబీజీ తిలక్, జీఎస్ శంకర్‌రావు,



జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బీ.వెంకట్‌రెడ్డి, బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, నాదెళ్ళ లీలావతి, నాయకులు పట్టణ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు జ్యోతి, లక్ష్మణ్, కోరాడ శ్రీనివాస్, నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్క మాధవరావు, కొత్త కాలనీ పార్టీ శాఖ సభ్యులు ఉన్నారు.

**-సంతాపం ప్రకటించిన రాష్ట్ర, జిల్లా నాయకులు**

కామ్రేడ్ జానయ్య మృతి పట్ల పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, డా.మిడియం బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, అన్నవరపు కనకయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, కే.బ్రహ్మాచారి, కారం పుల్లయ్యలు, సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి...

### విలేకరుల సమావేశంలో బాధితురాలు కృష్ణకుమారి

ఖమ్మం,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :




మా స్థిరాస్తిని కాజేసి నాపై బెదిరింపులకు పాల్పడుతూ చంపుతానని బెదిరిస్తున్న వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లూరుకు చెందిన మేకల కృష్ణకుమారి అధికారులను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... కల్లూరులో తమకున్న రెండు కుంటల భూమితో పాటు ఇతర స్థిరస్తులపై పోలీసు ఉద్యోగం చేస్తున్న మా మరిది ఫోర్జరీ సంతకాలు చేసి మా ఆస్తులను కాజేశాడని విమర్శించారు. అనంతరం పెద్ద మనుషుల సమక్షంలో పిలిపించిన క్రమంలో 3వాటాలుగా చెప్పి నమ్మబలికి వచ్చిన సొమ్ములో రూ.వ 40లక్షలు తీసుకొని కేవలం మీకు రూ. లక్ష మాత్రమే వస్తాయని బెదిరింపులకు పాల్పడుతున్నాడని, గిఫ్ట్ పేరుతో ఉన్న ఆస్తులను సైతం కాజేసి ఎటువంటి తోడు లేని నాపై బెదిరింపులకు పాల్పడి చంపుతానని నిత్యం భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తమ ఆస్తి తమకు దక్కే విధంగా న్యాయం చేయాలని, బెదిరింపులకు పాల్పడుతున్న తమ మరిది నుంచి రక్షణ కల్పించి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కృష్ణకుమారి వేడుకున్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

### ఈ నెల 28 నుండి మార్చి 19వరకు పరీక్షలు

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రవిబాబు



ఖమ్మం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ వార్షిఖ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రవిబాబు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులకు శుక్రవారం సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 123గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై నూతన కెలక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విధులు కేటాయించిన అదికారులు వెంటనే ఆయా పరీక్షా కేంద్రాలను సందర్శించి పర్నిచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటే తెలిపితే తగు చర్యలు



తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపిలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36578మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 70కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాకనఈటస్, దుర్వినియోగాలకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్‌లెట్‌లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్దారిత సమయంలో ప్రశ్నా ప్రతాలు, జవాబు పత్రాలు అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలెటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని,, ఉదయం 9గంటల తర్వాత అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయన్నారు. జవాబు పత్రాలను క్లోస్డ్ కంటైనర్‌లో తరలించేలా చూడాలని తఫాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144సెక్షన్ అమలు చేయాలనీ, రెవిన్యూ, పోలీస్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైపవర్ కమిటీ డా॥ కె శ్రీనివాసరావు, మెంబర్స్ వెంకటేశ్వరరావు, సింహాచలం, వీరభద్రం, చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖాపర అదికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు

మధిరరూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



మధిర మండలంలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీభార్గవి సూచించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కల్గిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీసులకు మండల ప్రజలకు సహకరించాలని కోరారు. బాధితులు ఏ అవసరం వచ్చినా నేరుగా తమను సంప్రదించాలని సూచించారు. గంజాయి, పేకాట తదితర మాదక ద్రవ్యాల విక్రయాలపై దృష్టిసారిసానతమని అదేవిధంగా చోటామోటా నాయకులు సెటిల్‌మెంట్లకు పాల్పడినా సహించమన్నారు. మండల పరిధిలో రాత్రీపగలు తేడా లేకుండా బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, జనవాసాల మధ్య ఉన్న బెల్టు దుకాణాలను తొలగించేలా చర్యలు చేపడతామన్నారు. యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండి ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు సహకరించాలని కోరారు.

## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు



మధిరరూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:


మధిర నియోజకవర్గ కేంద్రంలో అడిషనల్ జేఎఫ్‌సీఎం కోర్టు, పీడీఎం కోర్టు భవన నిర్మాణాలకు రూ.24కోట్ల నిధులు మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మధిర బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగ కలిశారు. మధిర కోర్టు భవన నిర్మాణం పూరనతయ్యేవరకు ప్రస్తుతం ఉన్న మల్టీ గ్రేయిన్ మార్కెట్లో తాత్కాలికంగా కోర్టును నడుపుకోవడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అనుమతులు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం కోర్టు ప్రాంగణంలో ఉన్న సబ్‌జైలును మరో చోటకు తరలించడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞపినత చేశారు. కోర్డు బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్టా పూర్ణచంద్రరావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది నెల్లూరి రవి పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



మధిరరూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:

మధిర మండలం సిరిపురం, సైదిల్లీపురం గ్రామాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణాలకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, మిరిపకాయల రామారావు, వంశీకృష్ణ, దారా బాలరాజు, చిలివేరు బుచ్చిరామయ్య, పులిబండ్ల చిట్టిబాబు, కోటా డేవిడ్, వనమా పిచ్చయ్య, వేమిరెడ్డి లక్ష్మారెడినడ, చీరాల వెంకటేశ్వరరావు, కంభంపాటి సునందరావు, కంటేపూడి పున్నయ్య, మన్నేపల్లి గురునాథం, వెంకన్న, నంద్రు విజయరావు, కనకపూడి వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రసాద్, నలమల శ్రీను పాల్గొన్నారు.




## రైతు వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం విరమించుకోవాలి : సిపిఎం



బోనకల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. తమ హక్కుల సాధన కోసం ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న అన్నదాతలపై బిజెపి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో 23 ఏండ్ల శుభశరణ్ సింగ్ మృతికి నిరసనగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. తొలుత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల భవనం నుంచి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను ఊరేగింపుగా స్థానిక బోసుబొమ్మ సెంటర్ వరకు తీసుకొచ్చి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోత్ నరేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. కార్పొరేటర్ సంస్థలకు వ్యవసాయ భూములను కట్టబెట్టేందుకు ఈ నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నేటి వరకు అమలు చేయకపోవడం వల్లనే రైతులు తిరిగి ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులపై కాల్పులు జరిపి తమ దాష్టికాన్ని మరోకసారి బిజెపి ప్రభుత్వం నిరూపించుకుందన్నారు. రైతులు చేస్తున్న ఆందోళనలకు సిపిఎం పూర్తిగా మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుల తెల్లాకుల శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు, బండి శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పాచారి, కొమ్మినేని సీతారాములు, మచ్చ గురవయ్య, బంకా శ్రీను, బిల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణపై వర్కుషాపు



బోనకల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రొడక్టివి కౌన్సిల్ వారిచే బోనకల్ నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ పురుషులకు స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌హాల్-1, మహిళలకు హాల్ -2లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, ఎపిపిసి కోఆర్డినేటర్ సత్యం శిక్షణ నిర్వాహకులు వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాన్ని అందుకోవాలని, ఇలాంటి నైపుణ్య శిక్షణ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణలో పాల్గొన్న యువతకు ధ్రువ పత్రంతో పాటు సంస్థ బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నిరుద్యోగ పురుషులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మక్క గద్దెల వద్ద ఐఎన్‌టీయూసీ నాయకుల పూజలు



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
రామవరం, గరీబ్‌పేటలో ఉన్న సమ్మక్క సారక్క జాతరకు ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఐఎన్‌టీయూసీ నాయకులతో కలిసి సందర్శించారు. సమ్మక్క సారక్క జాతరలో మూడు రోజుల నుంచి ప్రజలు భారీ స్థాయిలో తరలివచ్చిన భక్తిశ్రద్దలతో పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని వారు కోరుకున్న కోర్కెలన్నీ విజయవంతం కావాలని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ రజాక్‌తో పాటు గుడి నిర్వాహకులు కామిశెట్టి కొండలరావు, శాంతాదేవి, సాయిరాజ్, మల్లారపు కొమరయ్య, కొండల్, సన్నీ, పాష, టింకు, భక్తులు, మిత్రులు పాల్గొన్నారు.

### సీతంపేట రాఘవాపురం రహదారి మంజూరు చేయాలి - బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జి యెర్రా కామేష్



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
సీతంపేట ఆంజనేయస్వామి దేవాలయం నుంచి రాఘవాపురం బీటీ రోడ్డు మంజూరు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీతంపేట గ్రామంలో పర్యటించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... సీతంపేట గ్రామం నుంచి రాఘవాపురం గ్రామానికి చెందిన వందలాది మంది రైతులు, ప్రజలు ప్రయాణాలు కొనసాగిస్తుంటారని, సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతంపేట, రాఘవాపురం గ్రామాలు ఏర్పడి 60 ఏళ్లు దాటినా నేటికీ రహదారి లేకపోవడంతో పాలకుల అసమర్థతకు నిదర్శనమన్నారు. ప్రతీ నాయకుడు ఎన్నికలప్పుడు హామీ ఇవ్వడం, గెలిచాక మర్చిపోవడం పరిపాటిగా మారిందని యద్దేవ చేశారు. కలెక్టర్ చొరవ తీసుకొని సీతంపేట రాఘవాపురం రహదారి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, ఇంచార్జి నాగుల రవికుమార్, తడికమల్ల దిలీప్, తాళ్లూరి మోహన్ దాస్, తగరం శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

### సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఎంపీడీవో



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్ పంచాయతీలో ప్రారంభమైనటువంటి సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభాన్ని పురస్కరించుకొని అమ్మవారిని ఎంపీడీవో అశోక్‌కుమార్, సింగరేణి అధికారులు, నాయకులు సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కమిటీ మెంబర్లు ఎండీ రజాక్, బొబ్బల రవీందర్, గోపికుమార్‌స్వామి, కొలిపాక సత్యనారాయణ, పంచాయతీ గుమస్తా శివ, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, టీఏ అనీల్, ఎఫ్ఏ కేస్లీ పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన వీకే ఆస్పత్రి చైర్మన్



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
ఈ నెల 19వ తేదీన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ ఎల్టా ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి డ్రామా పోటీలు ఖమ్మంలో నిర్వహించారు. వీటిలో జిల్లా కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల టీమ్ ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ డ్రామా టీమ్ ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి డ్రామా పోటీల్లో పాల్గొనబోతున్న సందర్భంగా కొత్తగూడెం వీకేఆర్ ఆస్పత్రి మేనేజింగ్ చైర్మన్ షేక్ మహ్మద్‌పాషా శుక్రవారం కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి పాఠశాలకు స్వయంగా వెళ్లి విజేతలైన విద్యార్థినులను, ప్రిన్సిపాల్ కవిత, గైడ్ టీచర్ అరుణలను కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్టా జిల్లా ప్రెసిడెంట్ దస్తగిరి, జహంగీర్ షరీఫ్, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

### డీఎంహెచ్‌వో అక్రమాలు చేసినట్లు మేం నిరూపిస్తాం



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
డీఎంహెచ్‌వో అక్రమ చేసినట్లు మేం నిరూపిస్తామని, మేం చర్చకు సిద్ధమని, మీరు చర్చకు సిద్ధమా అని లంబాడీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీఎంహెచ్‌వో అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఇటీవల అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ద్వారా ఆదివాసీ బిడ్డలను స్టాఫ్ నర్సులుగా నియామకం చేసి అవినీతి, ఆరోపణలు రావడంతో వారిని అకారణంగా తొలగించినప్పుడు జిల్లాలో ఉన్న వైద్య ఆరోగ్యశాఖ జేఏసీ స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నందు నాయక్, నెహ్రూ నాయక్, రాందాస్ నాయక్, శ్రీకాంత్ నాయక్‌లు పాల్గొన్నారు.

### దేశం మొత్తానికి ఒకే రూల్ వర్తింపజేయాలి - ఒక్కరోజు గ్రామీణ బ్యాంకుల సమ్మె



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, దేశం మొత్తానికి ఒకే నేషనల్ రూరల్ బానయంకు ఆఫ్ ఇండియాగా ఒక్కతాటి మీదికి తేవాలని, బ్యాంకు ఉదోనయగుల ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా రీజినల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఏపీజీవీబీ రీజినల్ ఆఫీస్ ముందు సమ్మె చేశారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడెంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు ఒకరోజు సమ్మెలో పాల్గొన్నారని, ఈ సందర్భంగా బ్యాంకు కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవర్దన్, జలంధర్, విద్యాసాగర్, మాలోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




### శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్



చుంచుపల్లి, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
శ్రీచైతన్య స్కూల్ విద్యానగర్ బ్రాంచిలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. ప్రతీ నెల జరిగే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ నెల శ్రీచైతన్య యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్యలు ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించి విద్యార్థులకు, తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల దినోత్సవాన్ని తెలిపేలా విద్యార్థులను పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ముగిసిన సీఎంపీఎఫ్ ట్రస్టీ సభ్యులు సమావేశం



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
న్యూఢిల్లీలో ఈ నెల 22వ తేదీన సీఎంపీఎఫ్ ట్రస్టీ సభ్యుల 180వ బోర్డు సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి ఏబీకేఎంఎస్ (బీఎంఎస్) నుంచి కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఆశీస్ మూర్తి హాజరై ప్రధాన సమస్యలు, అంశాలపై చర్చించారు. కనీస పెన్షన్ రూ.వెయ్యి త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎంపీఎఫ్‌లో కొత్త రిక్రూట్‌మెంట్ ప్రక్రియను అనుసరించడం ద్వారా, సీఎంపీఎఫ్ మానవశక్తిని పెంచడానికి హామీ ఇవ్వబడిందని, సీఎంపీఎఫ్ అన్ని ప్రాంతీయ కార్యాలయాలు ఆధునీకరించబడతాయని, మే చివరి నాటికి మొత్తం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని, కమీషనర్ తెలియజేశారన్నారు.

### జర్నలిస్టు శంకర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
ప్రభుత్వ పాలనపరమైన లోపాలను ఎత్తిచూపడాన్ని తట్టుకోలేక తమకు వ్యతిరేక వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై కొందరు నాయకులు దాడులకు ప్రోత్సహించడం సిగ్గుచేటని జర్నలిస్టు అఫ్జల్ పఠాన్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ సర్కార్ వైఫల్యాలపై వరుస కథనాలను తెలంగాణ పత్రిక/న్యూస్‌లైన్ తెలుగు ఛానెల్ ద్వారా ప్రశ్నిస్తున్న జర్నలిస్టు శంకర్‌పై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

### క్రీడాకారులకు టీషర్టులు అందజేత

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:
సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఈ నెల 24,25,26 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జట్టుకు క్రీడాకారులకు గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుడు, సామాజికవేత్త గుగులోత్ రూప్లానాయక్ ఆర్థిక సహాయంతో తెచ్చిన టీ షర్టులను సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శంకర్ నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు భూక్యా కిషన్, అజ్మీరా మోహన్, ధరావత్ గణేష్, క్రికెట్ టీం లీడర్ ధరావత్ సురేష్, ఉపాధ్యాయులు రమేష్, నాగేశ్వరరావు, రాంకుమార్‌లు పాల్గొన్నారు.

# మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఎంపీ రేణుకలను కలిసిన కొత్వాల



పాల్వంచ అర్బన్, - ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన రేణుకా చౌదరిలను ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రులు నివాసంలో వారిని కలిసి కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి, ఉమ్మడి జిల్లా రైతుల అభ్యున్నతి విషయమై చర్చించారు. ఎంపీ రేణుకా చౌదరిని కలిసి సన్మానించారు. ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నల్లమల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి ముత్తయ్య, గంగిదేవిపాడు సొసైటీ వైస్ చైర్మన్ తూము వీరభద్రరావు, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పేటేటి నరేష్‌లు పాల్గొన్నారు.

## ఎప్సిఐకి నిర్ణీత గడువులోగా బియ్యం అందజేయాలి...

### సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్





ఖమ్మం,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : రబీ 2022-23 సీజన్‌కు సంబంధించిన ధాన్యం తాలుకు బియ్యం ఎప్సిఐ వారికి నిర్ణీత గడువులోగా అందజేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ పౌరసరఫరాల అధికారులను,రైస్ మిల్లర్స్ యజమానులను ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫౌరసరఫరాల అధికారులు రైస్ మిల్లర్స్ యాజమాన్యంతో పెండింగ్ ధాన్యం సరఫరాపై ఆయన సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... రబీ 2022-23సీజన్‌కు సంబంధించిన ధాన్యం తాలుకా బియ్యం జిల్లాలోని రైస్ మిల్లర్లు ఇప్పటివరకు కేవలం 21శాతం బియ్యంను మాత్రమే సరఫరా చేసియున్నారని మిగతా 79శాతం బియ్యంను ఎప్సిప వారికి త్వరితగతిన సరఫరా చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా, ప్రతి మిల్లర్లు తప్పనిసరిగా ప్రతిరోజు వారికి కేటాయించిన ధాన్యంను మర పట్టించి ఎప్సిఐ వారికి బియ్యం సరఫరా చేయవల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఫౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, ఫౌర సరఫరాల ఉప తహాశీల్దార్ సురేందర్, జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వరరావు, నగేష్, ఫౌర సరఫరాల చెకింగ్ ఇన్సిపెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సిరి చైతన్య వార్షికోత్సవ వేడుకలు



ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : ఖమ్మం త్రీ టౌన్ గుట్టల బజార్‌లోని సిరి చైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సోమయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా ట్రాఫిక్ ఏసీపి శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడుతూ.... విద్యార్థులు ఇంటర్ దశలోనే కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకుంటారని అన్నారు. మరో అతిధి జిల్లా పరిశ్రమల కేంద్ర మేనేజర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించాలని, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్ జిల్లా అద్యక్షులు కాంతారావు, క్రెడేయలు చైర్మన్ కొప్పు నరేష్, కో ఆర్డినేటర్ శశిధర్‌రెడ్డి, ఐఐటీ మదు తదితరులు మాట్లాడుతూ.... చదువుతో పాటు సంస్కృతి , క్రీడారాంగం కలిగి ఉండాలని, క్రమ శిక్షణతో మంచి మార్గంలో నడవడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ రామారావు, అధ్యాపకులు రవీందర్, శ్రీనివాస్, నరేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## టీషర్టులు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఈ నెల 24,25,26 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జట్టుకు క్రీడాకారులకు గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుడు, సామాజికవేత్త గుగులోత్ రూప్లానాయక్ ఆర్థిక సహాయంతో తెచ్చిన టీ షర్టులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు భూక్యా కిషన్, అజ్మీరా మోహన్, ధరావత్ గణేష్, క్రికెట్ టీం లీడర్ ధరావత్ సురేష్, ఉపాధ్యాయులు రమేష్, నాగేశ్వరరావు, రాంకుమార్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

### - మొక్కులు తీర్చుకొని తరించిన భక్తజనం



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని మండలంలోని గడ్డిగుట్ట వద్ద సమ్మక్క



సారలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. గడ్డిగుట్ట వద్ద సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంను తలపించింది. గత రెండు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా ఈ ప్రాంతానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో గడ్డిగుట్ట ప్రాంతం కిక్కిరిసిపోయింది. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అమ్మవార్లకు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.




## వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం



ములకలపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : ములకలపల్లిలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని క్లబ్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వీరభద్రం హాజరై టెన్త్, ఇంటర్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చారు. ప్రణాళికాబద్ధమైన చదువు కొనసాగించాలని, ఏకాగ్రత, పట్టుదల, చదువుతున్న పాఠ్యాంశాలు గుర్తు పెట్టుకోవడం చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. నిజజీవిత సంఘటనలు ఉదహరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుని వారు కూడా సేవా కార్యక్రమాలు చేయాలని క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు అన్నారు. అనంతరం క్లబ్ నిర్వాహకులు, కళాశాల యాజమాన్యం వీరభద్రాన్ని శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జ్యోతి, క్లబ్ కార్యదర్శి రేపాక ప్రసాదరావు, క్లబ్ కోశాధికారి ఎండి.రంజాన్, క్లబ్ సభ్యులు పద్దం నర్సింహారావు, కళాశాల లెక్చరర్ చంద్రమౌళి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గొడ్ల రాజు, సభ్యులు దాగం శ్రీను, ఉపాధ్యాయులు శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా పంచామృతాభిషేకం



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. దేవస్థాన అర్చకులు మేళతాళాలతో అమ్మవారి జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పూజలు చేసిన అనంతరం మూలవిరాట్‌లకు పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## మహాసభలను జయప్రదం చేయండి



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: వచ్చేనెల 3,4,5 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంగా జరిగే సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిట్ మహాసభ, బహిరంగ సభను జయప్రదం చేయాలని, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను పాల్వంచ మండలం జగన్నాథపురం, కేశవాపురం, నాగారం కాలనీ, రంగాపురం కాలనీ, నాగారం, రేపల్లెవాడ, నారాయణరావుపేట, సంగం, చంద్రుగొండ, దంతెలబోర, ఎస్సీ కాలనీ, దంతెలబోర ఎస్సీ కాలనీ, దంతెలబోర, గొల్లగూడెం, పాల్వంచ టౌన్, పోస్టాఫీస్ సెంటర్, శాస్త్రీరోడ్, నటరాజ్ సెంటర్, మార్కెట్ సెంటర్, భజన మందిర్ సెంటర్, మున్సిపల్ ఆఫీసర్ సెంటర్, పూర్ణ టీ స్టాల్ సెంటర్, బస్టాండ్ సెంటర్లలో పోస్టర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రాంబాబు, పూనెం రమేష్‌లు పాల్గొన్నారు.

వార్త



# జగజ్జననికి..
# జననీరాజనం



జనజాతర సందోహం




# జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సత్తాచాటిన లోహిత

*అశ్వాపురం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త.*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వెంగళ లోహిత ద్వితీయ స్థానం సాధించింది. గురువారం కొత్తగూడెంలోని సింగరేణి గర్ల్స్ హైస్కూల్‌లో 120పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అన్ని జిల్లాలలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు శనివారం రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. మల్లెలమడుగు పాఠశాలలో లోహితను టాలెంట్ టెస్ట్‌కు సన్నద్ధంచేసిన సైన్స్




టీచర్ ఆవుల విజయభాస్కర్‌ను విద్యార్థిని పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ పెనుగంటి రమాదేవి వైస్‌చైర్మన్ వేల్పుల వెంకన్న కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న సింగం శ్రీధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ అభినందించారు.

## శివలింగార్చన పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:*



మణుగూరు మండలం జయశంకర్‌సార్ నగర్‌లోని శ్రీఅనంతసద్గుర ఆత్మభోదనామృత జ్ఞానపీఠం నందు శుక్రవారం మాగపౌర్ణమి సందర్భంగా పంచాక్షరీ ఏకనామభజన కార్యక్రమంలో భాగంగా శివలింగార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు, మల్లీడి లాలయ్య, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాధునికి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:*



మండలంలోని సాయినగర్ నందు శ్రీసాయిబాబా ఆలయంలో విగ్రహప్రతిష్ట 30వ సంవత్సరం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కాగడ హారతి, పాలాభిషేకం, పుష్పాలంకరణ, సాయిచాలీసా పారాయణం, పల్లకి సేవా తదితర పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:*



మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని ఫిష్‌మార్కెట్ ఏరియాలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.2వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరాహుస్సేన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:*

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని సాయిబాబా ఆలయంలో 30వ వార్షికోతనసవం సందర్భంగా ఆలయం వద్ద వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరాహుస్సేన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలి

*అశ్వాపురం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త.*




భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటి ఆదేశానుసారం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డి పిలుపుమేరకు ఈ నెల20 నుండి నిర్వహిస్తున్న విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తాటిపాముల ఐలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పార్టీ మండల నాయకులతో కలిసి విజయసంకల్పయాత్ర గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న సాయంత్రం నాలుగు గంటలకు పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణంలో నిర్వహించు బైక్ ర్యాలీ మరియు కార్నర్ సమావేశాన్ని జయద్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి ప్రభారి అజ్మీర కృష్ణవేణి నాయక్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## లక్ష్మీనగరంలో చోరీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న నటరాజ్ సూపర్ మార్కెట్ షటర్ తాళ్లలను అర్ధరాత్రి ఇద్దరు గుర్తు తెలియని దుండగులు పగలగొట్టే ప్రయత్నం చేశారు. ఎంతకి తాళ్లలు తెరుచోచుకోక పోవడంతో సుమారు అర్ధగంట సేపు షాపు వద్దనే తాళ్లలు తీయుటకు ప్రయత్నించారు. తమ ప్రయత్నం విఫలం అవడంతో పక్కనే ఉన్న ఒక పురుగు మందుల షాపు తాళ్లలను పగలగొట్టి షాపులోకి చోరబడి కొంత నగదును ఎత్తుకెళ్లారు. దొంగలు నటరాజు సూపర్ మార్కెట్ వద్ద తాళ్లలు పగలగొట్టే దృశ్యాలు సిసి కెమెరాల రికార్డ్ అయ్యాయి. ఇద్దరు వ్యక్తులు ముసుకు వేసుకొని చోరీకి ప్రయత్నించినట్లు సీసీ కెమెరాలు రికార్డ్ అయ్యాయి. మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో దొంగలు సంచరించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## భద్రాద్రి హరిహర క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు


*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని శ్రీహరిహర అయ్యప్పక్షేత్రంలో శుక్రవారం వార్షిక బ్రహ్మోత్సవాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ముందుగా ప్రాతఃకలా పూజా కార్యక్రమాలో ప్రారంభించి మంగళ ప్రదక్షిణ గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, ధ్వజహారోహణం హోమలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, మహానైవేద్యం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం మల్లికాపురాత్తు అమ్మవారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## రాబడి రాని వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టి నష్టపోకండి

### -అధికారులకు సూచించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

*భద్రాచలం, ప్రభాతవార్త:*



మన ఉద్యోగులులో కొంతమంది వారికి వస్తున్న చిన్న జీవితంలోని ముఖ్యమైన కొంత భాగాన్ని అవగాహన లోపంతో పెట్టుబడులు పెట్టడడం, లేదా వివిధ స్కీంలు కట్టి నష్టపోతున్నట్లు నా దృష్టికి వచ్చినందున వివిధ బ్యాంక్ సిబ్బంది చేత అవగాహన కల్పించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న యూనిట్ ఆఫీసర్లు, సిబ్బందికి నిపుణులైన బ్యాంకర్స్, ఇన్‌వెస్టర్‌లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న ఎక్కువ శాతం మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ అయిన తర్వాత కొందరికి పెన్షన్ కూడా రాని పరిస్థితి ఉందని, అందుకు తెలిసో, తెలియకో లేక ఎవరినో నమ్మి రాబడి లేని వాటిలోనూ లాభాలు వస్తున్నాయని పెట్టుబడి పెట్టి నష్టపోకుండా సొంతంగా అవగాహనతో నష్టం లేకుండా కుటుంబాలకు తోడుగా ఉండే ఆర్థికపరమైన అవగాహన కల్పించుకొని, సరి అయిన ఆర్థికరమైన మార్గంలో నడుచుటకు బ్యాంకర్స్, ఇన్‌వెస్టర్లు వివిధ ఫిక్స్ డిపాజిట్‌కి తలసరి ఆదాయం ఎంత వస్తుందో వారి సూచలను పాటించి ఆర్థిక అభివృద్ధి దిశగా పయనించి తమ కుటుంబాలను పోషించుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం వివిధ బ్యాంకుల నుండి వచ్చిన బ్యాంకర్స్, ఇన్‌వెస్టర్లు డబ్బును ఏ విధంగా పొదుపు చేయాలో, కాల పరిమితికి సంబంధించిన అంశాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్‌బాబు, ఏసిఎంఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ బ్యాంకుల నుండి వచ్చిన ఇన్‌వెస్టర్లు హేమంత్, స్పందన, రమేష్, ముకేష్, శ్రీనివాస్, ఐటిడిఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక అలంకరణతో పరమశివుడు

నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మాఘశుద్ద చతుర్ధశి శుక్రవారం పర్వదినాన్ని పురష్కరించుకొని నల్లబెల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో తామర కమలాలతో కల్వ శివునిగా దేవాలయ పూజారి శ్రీనివాస శర్మ ప్రత్యేక అలంకరణ పరమ శివునిగా చేశారు. శుక్రవారం భక్తులకు ఆ రాజరాజేశ్వరుడు కల్వ శివునిగా దర్శనమిచ్చాడు. అనంతరం సకల దేవతామూర్తులకు దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. మార్చి 8న జరిగే మహాశివరాత్రి పర్వదినం కోసం దేవాలయ ధర్మకర్తలు, శాశ్వత రాజ పోషకులు, దేవాలయ కమిటీ, ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# గిట్టుబాటు ధర కల్పించడంలో పాలకులు విఫలం



దుగ్గొండి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక మద్దతు ధర కల్పించాలని డిల్లీలో ధర్నా చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులను నిరసిస్తూ మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం నల్లబ్యాడ్జీలతో రైతు సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి మాట్లాడుతూ డిల్లీలో రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పోలీసుల కాల్పుల్లో శుభకరుణ్‌సింగ్ మరణించారన్నారు. రైతులపై పోలీసులు కాల్పులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల నాయకులు కోడెం రమేష్, నర్సింహస్వామి, రాజు, కొండబత్తుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల లక్ష్మీనారాయణ మృతి పార్టీకి తీరని లోటు



నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఎంసిపి ఐయు నర్సంపేట డివిజన్ కమిటీ సభ్యుడు, సీనియర్ నాయకులు పిట్టల లక్ష్మీనారాయణ మరణం పీడిత ప్రజా ఉద్యమా లకు ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటు అని ఎంసిపిఐయు నేతలు అన్నారు. శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందిన నర్సంపేట మండలం, ఇటుకలపల్లి గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మీనారాయణ ఎంసిపిఐయు ఏర్పాటు నుండి కీలక భూమిక పోషించారని, ప్రజల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం, రైతుల కోసం, అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు, నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి విలువల కోసం తప్పకుండా, మడమ తిప్పకుండా, పార్టీ విలువల కోసం, ప్రజల వైపు నిలబడ్డారని కొనియాడారు. నర్సంపేట ప్రాంతంలో దివంగత మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో జరిగిన అనేక ప్రజా పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. లక్ష్మీనారాయణ మృతి వార్త తెలిసిన వెంటనే ఎంసిపిఐయు నాయకులు ఇటుకాలపల్లి గ్రామానికి వెళ్లి లక్ష్మీనారాయణ ప్రార్ధీవ దేహంపై ఎర్రని వస్త్రం కప్పి, పూలమాలవేసి నివాళ్లర్పించారు. లోక్ష్మీనారాయణ మృతదేహం వద్ద నివాళ్లర్పించిన వారిలో ఎంసిపిఐయు సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు, వంగాల రాగసుధ, నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజాసాహెబ్, నర్సంపేట మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, విద్యార్థి సంఘ నాయకులు జన్ను రమేష్, మార్త నాగరాజు, ఎండి మాషుక్, తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌సీని అమలు చేయాలి

## - పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెస్లీ

చంద్రుగొండ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

రిటైర్డ్ ఉద్యోగులకు పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈజీఆర్ వెస్లీ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రం చంద్రుగొండలో శుక్రవారం పెన్షనర్స్‌డే నిర్వహించారు. డీఏతో పాటు ప్రతీ నెల 1వ తేదీన పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజర్ రఘురాం, డాక్టర్ వెంకటప్రకాష్, సీనియర్ పెన్షనర్లు మురళీప్రసాద్, లక్ష్మీ, కోటేశ్వరమ్మ, అచ్యుతరావులను సన్మానించారు. యూనిట్ అధనయక్షుడు సుధాకర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, నారాయణరావు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# సేవాదళ్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

చంద్రుగొండ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ మండల అద్యక్షుడిగా బుంగా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కొదుమూరి దయాకర్‌రావు జిల్లా అధ్యక్షుడు కేశవబోయిన నర్సింహారావులు నియామకపు లేఖను శుక్రవారం శ్రీనివాసరావుకు అందించారు. అనంతరం శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇటీవల నియోజకవరనగ కార్యదర్శిగా నియమితుడైన బెండాలపాడుకు చెందిన ఫజల్ బక్ష్‌ను సన్మానించారు. సారేపల్లి శేఖర్, కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ; రామకృష్ణ, బొర్రా సురేష్, దారం గోవిందరెడ్డి, మనోహర్, బడుగు కృష్ణవేణి, రుక్మిణి పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

## - గ్రామాల్లో జాతర సందడి నెలకొంది

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

నాటి రాచరిక పాలనపై వీర వనితలు సమ్మక్క, సారలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండల పరిధిలోని రామాటాకీస్ ఏరియా, గౌతంపూర్, 2 ఇంక్లైన్, గరీబ్‌పేట, లక్ష్మీదేవిపల్లి, పులిగుండం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రదేశాలను శుక్రవారం సందర్శించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... జాతరల్లో మత సామరస్యం వెల్లివిరుస్తోందని, కులమతాలకు అతీతంగా ఉత్సవాల్లో పాలొనగని దేవతామూర్తుల గద్దెలు, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు. వ్యయప్రయాసలకోడిన ఉతనసవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేస్తున్న ఉత్సవ కమిటీలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబాఈర్‌పాషా, బందెల నర్సయ్య, సలిగంటి శ్రీనివాస్, మల్లికార్జున్‌రావు, వీరస్వామి, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటం పై కేంద్ర ప్రభుత్వ ధమనకాండ నశించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటంపై కేంద్ర ప్రభుత్వం హర్యాన పోలీసులతో కాల్పులు జరిపించి ఆ కాల్పుల్లో రైతు కరణ్ సింగ్ అమరుడయ్యాడు. కేంద్ర ప్రభుత్వ నిర్బంధ కాండను నిరసిస్తూ శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి మాట్లా డుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్ మిత్రులైన ఆధాని, అంబానీలకు అప్పచెప్పాడని అన్నారు. పభుత్వ రంగ సంస్థలు అన్నీ అమ్మకానికి పెట్టి చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించకుండా దేశంలో నిరుద్యోగాన్ని పెంచడాని, దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీశాడని అన్నారు.




# ఖమ్మం బహిరంగ సభను విజయవంత చేయండి: ఇఫ్టూ




ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రభాతవార్త23:

సీపీఐ ఎంఎల్‌లోని మూడు వర్గాలు సంయుక్తంగా ఖమ్మంలో నిర్వహించే బహిరంగసభను విజయవంత చేయాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి యాకుబ్‌షావళివెంకన్నలు మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ ఫిల్టర్‌బెడ్ వద్ద నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొనిమాట్లాడుతూ, బిజేపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యంగ ద్వార సంక్రమించిన హక్కులను కాలరాస్తుందన్నారు. బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులపై ప్రభుత్వాలపై ఐటీ, ఈడీ, సీబిఐలను ఉసిగోలిపి అణిచివేతకు గురిచేస్తుందన్నారు. దీని కోసం అన్ని పార్టీలు ఏకతాటిపై వచ్చి రాజ్యంగ వ్యతిరేఖ శక్తులను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిఇలా ఉండగ ఖమ్మంలో మార్చి 4న జరిగేబహిరంగ సభను విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మూడు పార్టీలకు చెందిన నాయకులు గురునాథం, మహేష్, ప్రకాష్, నందు, సురేష్, సంజీవ్, రవి, జానీమియా, ఉపేం దర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఐఎన్టీసీయూ-ఎస్‌డబ్ల్యూయూ

## రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా హనుమంతు నియామకంపట్ల హర్షం

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ టీఎస్ ఆర్టీసీ యూనియన్ ఐఎన్టీసీయూ-స్టాఫ్ అండ్ వర్కర్ యూనియన్(ఎస్‌డబ్ల్యూయూ)కు అతి ముఖ్యమైన పదవి రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా టీజేఎంయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్‌కు వరించడం పట్ల టీజేఎంయూ నర్సంపేట డిపో మాజీ సెక్రటరీ గొలనుకొండ వేణు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణు శుక్రవారం పాత్రికేయులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఆర్టీసీ టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జేఏసీ కన్వీనర్‌గా హనుమంతు ముదిరాజ్ వివిధ పదవులలో ఉంటూ యావత్ ఆర్టీసీ కార్మికుల ఆక్సిజన్ అయినటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం, కార్మికుల సంక్షేమం కోసం, ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘ సమస్యల కోసం నిరంతరం గత భారాస ప్రభుత్వంపై వీరోచితంగా పోరాటం చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తన పాత్రను నిర్వర్తించిన హనుమంతు ముదిరాజ్ చేసిన కృషిని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐఎన్టీసీయూ జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవరెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యూనియన్ ఐఎన్టీసీయూ- (ఎస్‌డబ్ల్యూయూ)కి హనుమంతు ముదిరాజ్‌ను రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా నియమించడం పట్ల వేణు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐన్టీసీయూ(ఎస్‌డబ్ల్యూయూ) యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ హోదాలో హనుమంతు ముదిరాజ్ వన్నె తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విలీనం సంపూర్ణం కోసం, ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయుటకు కృషి చేయడానికే టీజేఎం యూను ఎస్‌డబ్ల్యూయూలో విలీనం చేయడం జరిగింద న్నారు. హనుమంతు ఆర్టీసీ కార్మికులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వారధిగా ఉండి కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీలను, పెండింగ్ బకాయిలను ఇతరత్ర తదితర సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతారని వేణు అన్నారు. కావున ఆర్టీసీలోనున్న అన్ని యూనియన్‌లలోనున్న ప్రతి ఒక కార్మికుడు కూడా అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధమైన ఐఎన్టీసీయూ-ఎస్‌డబ్ల్యూ యూనియన్‌లో చేరి యూనియన్‌ను బలోపేతం చేయవలసిందిగా వేణు కోరారు.


# నాసిరకంగా ఆర్‌టిసి బస్టాండ్ ప్రహరీ నిర్మాణం

### పట్టించుకోని ఆర్‌టిసి అధికారులు

*దమ్మపేట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం దమ్మపేటలో గల ఆర్‌టిసి బస్టాండ్‌కు చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ నాసిరకంగా సాగుతుంది. లక్షల రూపాయలు వెచ్చించి చేపట్టిన ప్రహరీగోడ నిర్మాణం నాసిరకంగా సాగుతుండటంపై పట్టణ వాసులు





ముక్కున వేలేసుకునే పరిస్థితి నెలకొంది. ఈ ప్రహరీ గోడ నిర్మాణం కోసం స్థానిక వాగుల నుండి ఇసుకను తీసుకొస్తున్నారు. ఇసుకను గుట్టలుగా పోసి సిమెంట్‌ను లెక్కవత్రం లేకుండా కలిపి గోడ నిర్మాణానికి వాడుతున్నారు. ఈ ప్రహరీ నిర్మాణంపై ఆర్‌టిసి అధికారుల పర్యవేక్షణ కొరవడింది. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో గుత్తేదారులు ప్రహరీ నిర్మాణం ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ జెఇ రహీమ్ సమాచారం కోసం చరవాణి ద్వారా ప్రయత్నిస్తే ఆయన అందుబాటులోకి రాలేదు. నాసిరకంగా సాగుతున్న పనులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రహరీ నిర్మాణంపై అధికారులు



స్పందించి విచారణ చేపట్టి పనులు నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎరువుల దుకాణాలు, పంటలను పరిశీలించిన జిల్లా అధికారి

*దమ్మపేట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు శుక్రవారం మండలంలోని ఎరువుల, పురుగు మందుల దుకాణాలను, పంటలను పరిశీలించారు. ముందుగా మండలంలోని మల్లారం రైతువేదికలో అశ్వారావుపేట డివిజన్ దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులందరూ పిఎం కిసాన్‌కు అర్హులైన



రైతులందరితో ఈకెవైసి చేయించాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేటలో దుకాణాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా పంటలను పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో ఏడిఎ అఫ్జల్‌బేగం, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు మంజూరు పట్ల ఎంఎల్ఏ జారె హర్షం

### 60రోజుల పాలనలో నియోజకవర్గానికి

### రూ. 33 కోట్ల నిధులు మంజూరు

*దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త) :*

అశ్వారావుపేట శాసనసభ్యునిగా పదవీబాధ్యతల స్వీకరించిన మొదటి 60రోజులలో నియోజకవర్గానికి 33 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేయించానని ఎంఎల్ఏ జారె ఆదినారాయణ శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. గండుగుల పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంఎల్ ఏ 60రోజుల ప్రజా జీవితంలో తాను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించిన ప్రజా ఆర్థిక ప్రగతి నిధుల విషయమై పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో మొదటిసారిగా అధికారికంగా కోర్టు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి మంజూరు చేయించిన అభివృద్ధి పనుల వివరాలను తెలిపారు. వ్యాయామానికి



అవసరమైన ఇండోర్ స్టేడియం 5 ఎకరాల ప్రాంగణంలో నిర్మించనున్నట్లు , అందుకు 3.50కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రభుత్వ భూమిని సేకరించే పనిలో అశ్వారావుపేట, దమ్మపేట మండలాల రెవిన్యూ అధికారులు ఉన్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకం ద్వారా 8.50 కోట్లు, ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 10కోట్ల రూపాయలతో మొత్తం 18 .50కోట్ల రూపాయలతో క్రొత్తగా సి.సి. రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి 2కోట్లు, నీటి వసతులకు 1కోటి, విపత్తుల వలన నష్టపోయిన రోడ్లకు 9కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అంతేగాక అనాధ శవాలకు సంబంధించి అశ్వారావుపేటలో నూతనంగా మార్చురిని కూడా నిర్మించేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ 60 రోజులలో అధికారులు తమ విధులవట్ల అప్రమత్తంగానే ఉన్నట్లు గమనించారని అన్నారు. అక్కడక్కడ కొంతమంది మొద్దు నిద్ర వీడకుండా జాప్యం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని , వారికి కూడా తమ ప్రవర్తన మార్చుకునే అవకాశం ఇస్తున్నాని, అప్పటికీ మారకపోతే ఎప్పుడు ఎవరికి వేటు పడుతుందో తనకే తెలియదని, కాబట్టి అధికారులు అన్ని సమయాలలో ప్రజలతో మమేకమై ప్రభుత్వానికి భాసటగా తమ విధులను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలపాటి ప్రసాద్,ఎంపిపి సోయం ప్రసాద్, ఎల్లిన రాఘవరావు,అత్తులూరి వెంకటరామారావు, కక్కిరాల రమేష్, యరగొర్ల రాధాకృష్ణ, మద్దిశెట్టి సత్యప్రసాద్,కెవి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, కాసాని ప్రసాద్, ఎర్రా వసంతరావు, పాల్గొన్నారు.

### తల్లులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

*పరకాల, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త):*

పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలోని ఆగ్రంపాడ్ గ్రామంలోని శ్రీ సమ్మక్క-సారక్క అమ్మవార్లను కుటుంబ సమేతంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు అమ్మవార్ల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.సమ్మక్క తల్లి భక్తుల కొంగు బంగారం అయిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




### అటవీ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం



*దమ్మపేట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని పట్వారిగూడెం రైతువేదికలో గిరిజన ఉప పథకం క్రింద అటవీ వ్యవసాయ పద్ధతులపై శుక్రవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎవి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఐటిసి/ఎంఎస్‌కె సహకారంతో ఎస్ఎస్‌జిఎస్ (సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్) సంస్థ బృందం ద్వారా నిర్వహించిన ఈ శిక్షణలో 8 గ్రామాలకు చెందిన 40 మంది రైతులు పాల్గొన్నారు. కాగా డాక్టర్ రామాంజనేయులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి లక్ష్మీనారాయణమ్మలు జామాయిల్ సాగు ద్వారా రైతులు ఆదాయం పెరగడానికి చేపట్టే సుస్థిర వ్యవసాయ పద్ధతులపై వివరించారు. జామాయిల్, పామాయిల్, జీడిమామిడి, కుంకుడు చెట్ల పెంపకం, వాటిలో లాభసాటిగా సాగు చేయదగిన అంతర్‌పంటలు, నీరు, ఎరువుల యాజమాన్యంల గురించి విపులంగా వివరించారు. ఇలా సమగ్ర సస్యరక్షణ పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ సతీష్, బృంద సిబ్బంది ఎన్ రంగారావు, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం



*దమ్మపేట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని సుధాపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పంచమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, అలంకరణలు, సహస్ర నామార్చనలు, కుంకుమ పూజలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరాల రమేష్ ఆలయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొనగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులచే ఆయనను శాలువాతో సత్కరించారు. భక్తులు పలువురు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## చిలకలగండి అమ్మవారి ఆలయంలో 29న వేలం పాట

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):*

చిలకలగండి ఆలయంలో జరుగు జాతర మహోత్సవాల్లో దుకాణాల ఏర్పాటుకై ఈనెల 29న ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ నేపధ్యంలో జాతరలో ఏడు రోజుల పాటు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, లడ్డూ పులిహోర అమ్ముకొనుటకు, ఐస్‌క్రీమ్ కూల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుటకు గాను దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు అధికారుల సమక్షంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు. ది.05.04.2024 నుండి 11.04.2024 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాల నిర్వహించుకునేందుకు ఈనెల 29వ తేదీ గురువారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా ధరావత సొమ్ము చెల్లించి వేలంపాట నిబంధనల మేరకు వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.




# కోటిలింగాల వద్ద బుగ్గ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

## వంతెన నిర్మాణానికి సింగరేణి సంస్థ సుముఖత వ్యక్తం- కోటి లింగాలను పరిశీలించిన సింగరేణి సంస్థ

కారేపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సర్వధినాన నిర్వహించే కోటిలింగాల జాతర సమయంలో కారేపల్లి పరిసర ప్రాంతాల నుండి వచ్చే వందలాది మంది భక్తులకు ఇబ్బందులు కలగకుండా పలుమార్లు వచ్చిన విజ్ఞప్తుల మేరకు బుగ్గ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాధనలను శుక్రవారం సింగరేని జీఎం ఆనంద్ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం పోలంపల్లి పరిధిలోని కోటిలింగాల పరిసర ప్రాంతాలను శుక్రవారం సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ఆనంద్ పరిశీలించారు. కోటిలింగాల బుగ్గవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పలువురు వైరా ఎమ్మెల్యేకు తెలపడంతో స్పందించిన ఎమ్మెల్యే సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ ఆనంద్‌ను సింగరేని సంస్థ నిధుల ద్వారా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా దీనిపై స్పందించిన జనరల్ మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ..... గత





కొన్ని సంవత్సరాల నుండి శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ కోటిలాంగాలలో జాతర అంగరంగ వైభవంగా జరుగుతుండడంతో అక్కడ ప్రత్యేక వసతులపై వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచనల మేరకు ఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ బుగ్గ వాగు దాటి కోటిలింగాలను దర్శించాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బుగ్గవాగుపై వంతెన నిర్మాణం చేపట్టి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ వెంట సింగరేణి సివిల్ ఎస్ఈ రవికుమార్, అంజిరెడ్డి, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ బద్రునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారీ చంద్రప్రకాష్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ, ఎస్టీ సెల్ నాయకులు భీముడు, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష, రాజేష్, మాజీ సర్పంచ్ అలెం వెంకటేశ్వర్లు, దారావత్ మునిరామ్, కళ్యాణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రాంతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు సభ

వైరా, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలైన జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి రాబోయే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించాలని సూచించారు. క్రమశిక్ష నైతిక విలువలతో కూడిన విద్యా బోధన చేయడమే మా క్రాంతి జూనియర్ కళాశాల ప్రత్యేకత అని అన్నారు. గత విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయి





మార్కులు సాధించిన విద్యార్థులను, వివిధ సామాజిక సేవ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేసూనత అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, టిఆర్ఎస్ ఎంఎ ఉపాధ్యక్షులు ఉమాశంకర్, ప్రముఖ మోటివేటర్ తాటిపల్లి సుధీర్, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, అధ్యాపకులు మజీద్, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

కొణిజర్ల, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

ఈ నెల26న వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో జరగబోయే భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్రను ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి కొణిజర్ల మండల అధ్యక్షులు తుప్పతి మల్లికార్జున్ శుక్రవారం మండల కార్యవర్గ సమావేశంలో పిలుపునిచ్చారు. అనంతరం వైరా అసెంబ్లీ ప్రబారి రుక్మారావు మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర 26వ తారీఖున మూడు గంటలకు స్టేజిపినపాక వద్ద వైరా నియోజకవర్గానికి చేరుకుంటుందని, అక్కడకు నాయకులు, కార్యకర్తలు బైక్‌లతో స్వాగతం పలకడం జరుగుతుందని, అనంతరం వైరా రింగు రోడ్డు వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, తిరిగి యాత్ర ప్రారంభమై వైరా మండలం పాలడుగు గ్రామం వదనద యాత్ర ముగుస్తుందని తెలియజేశారు. అనంతరంయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రరమంలో అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి కొల్లి సుధాకర్, గుగులోతు



కుమార్‌నాయక్, జనార్ధన్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, నాగార్జున్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ ఆశ్రమంలో అన్నదానం - తుమ్మల యోహాన్ కు వేడుక

రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:

రఘునాథపాలెం మండలం మదర్‌తెరిస్సా అనాథాశ్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ కుమారుడు యోహాన్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం అన్నదానం నిర్వహించారు. తొలుత అనాథలైన వృద్దుల సమక్షంలో కేకు కోసి వేడుక ఘనంగాజరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు బానోతు తారాదేవి, మాజీ సర్పంచ్‌లు బండి వెంకన్న, కేళోతు దేవ్‌సింగ్, నాయకులు వాంకుడోతు దీప్లానాయక్, బాలాజీనాయక్, కోటేశ్‌నాయక్, రామ్మూర్తినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వరి రైతులకు సూచనలు చేసిన వ్యవసాయాధికారి



కారేపలి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కోటిలింగాల కట్టు కింద సాగుతున్న వరి పంటను మండల వ్యవసాయ అధికారి కె ఉమామహేశ్వర్‌రెడ్డి రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించి పలు సూచనలు చేశరాఉ. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ.... మండలంలో 400ఎకరాలలో వరి పంట సాగుచేయగా ప్రస్తుత పరిస్దితులలో వరిలో కాండం తోలుచు పురుగు ఉధృతి అధికంగా ఉందన్నారు. కాండం తోలుచు పురుగు ఆశించిన వరి దుబ్బులు వరి పిలకలు, సుడిగాకు ఎండిపోయి సుడి ఆకు లాగితే సులువుగా ఊడి పోతుందని కాండం యొక్క భాగంలో పురుగు నష్టపరిచి ఉంటుందన్నారు. రైతులు పురుగు ఉధృతి గమనించిన వెంటనే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ అనే పొడుమంచును ఎకరానికి 400ల గ్రాములు చొప్పున 200ల లీటర్ల నీళ్ళలో కలుపుకొని 10రోజుల వ్యవధిలో 2సార్లు పిచికారి చేయాలన్నారు. అదే విధంగా వరి పంటలో జింకులో పలక్షణాలు గమనించారు. జింకులోపం లోపించినటువంటి మొక్కలు ముదురు ఆకులు మీద ఇటుకరాయిరంగ మచ్చలు ఏర్పడతాయి. తుప్పురంగు మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు ఎకరానికి 200ల గ్రాముల జింక్ సల్ఫేట్‌ని 200ల లీటర్ల నీళ్ళు కలుపుకొని పిఛికారి చేసుకోవాలని, రైతులకు జాగ్రత్తలు పాటించి వరిలో అధిక దిగుబడులు పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రమీల, పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిశీలించాలని ఎంపీడీవోను ఆదేశించిన సీఈవో

కారేపల్లి,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



నీటి సమస్యలు తలెత్తకుండా వేసవికాలంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో వినోద్ సింగరేణి ఎంపీడీవో జి సురేందర్‌ను శుక్రవారం ఆదేశించారు.ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలంలో గ్రామీణ ఉపాది హామీ పనుల వివరాలు... ఇతర పనులకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ.... బదిలీ అనంతరం ఖమ్మం జిల్లాకు వచ్చిన తర్వాత మండలాల సందర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కారేపల్లి ప్రధాన వీధుల్లో డ్రైనేజ్ ఆక్రమణలకు సంబంధించి పలువురికి ఇచ్చిన నోటీసుల విషంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోని ఆదేశించారు. ఈ సదర్భంగా రైల్వే క్వాటర్స్ సమీపంలో డ్రైన్ విషయమై రైల్వే అధికారులతో చర్చించాలని సూచించారు. బీసీ కాలనీ ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉన్నందున తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి ఫర్నిచర్ వితరణ

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:** మౌళిక సదుపాయాల్లో భాగంగా సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రేగులచెలక అంగన్‌వాడీ కేంద్రాలకు ఫర్నిచర్ వితరణ చేశారు. ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య ఆధ్వర్యంలో ఒక్కో కేంద్రానికి 15 కుర్చీలు చొప్పున అందచేశారు. ఈ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీటిని సమకూర్చారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో పాటు కుర్చీలు, జారుడు బల్లలు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రమాదేవి, ఎస్‌వో కృష్ణకుమారి అంగన్‌వాడీ ఉపాధ్యాయులు చెరుకూరి జయప్రద, మంగిశెట్టి వెంకటలక్ష్మీ, రాజేశ్వరి ఆశావర్కర్లు సుశీల, లక్ష్మీ, గర్భిణీలు,బాలింతల తల్లుల కమిటీ పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు దుప్పట్లు పంపిణీ




తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి తోటలో 50 మంది వ్యవసాయ కూలీలకు దుప్పట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ కర్నాటి లక్ష్మారెడ్డి, డిసి పూలబాల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, వేమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గ్రామ ప్రజలు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓ చంద్రమౌళికి సన్మానం



తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన చంద్రమౌళిని శుక్రవారం తల్లాడ మండల నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటి కొండపల్లి శ్రీదేవి, పంచాయితీ ఈఓ మహేష్, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, కోటేరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అన్నారుగూడెం ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00ల వరకు అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావుపేట, లక్ష్మీనగర్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సీతారాంపురంలో చోరీ

కారేపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



తాళం వేసి ఉన్న తలుపులను పగలగొట్టి ఇంట్లో ఉన్న 3తులాల బంగారాన్ని అపహరించిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వీరవెల్లి శ్యాంసుందర్ ఈ నెల 21న కుటుంబ సమేతంగా మేడారం జాతరకి తరలివెళ్ళాడు. తిరిగి శుక్రవారం ఉదయం జాతర నుంచి వచ్చి చూడగా బయట తలుపు పగలగొట్టి ఉంది. పరిశీలించగా ఇంట్లో ఉన్న బీరువాను దొంగలు పగలగొట్టి 3తులాల బంగారాన్ని అపహరించినట్లు గమనించారు. వెంటనే కారేపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై నార్లపురం రాజారాం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

నిమ్మలవారిపల్లికి చెందిన నిమ్మల ప్రభాకర్ (37) అనే రైతు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. శుక్రవారం ఉదయం ఆరున్నర గంటలకు తన వ్యవసాయ పొలంలో ఒడ్డుకు గడ్డి కోస్తున్న సందర్భంలో విద్యుత్ స్తంబం సపోర్టు వైర్‌కు ఇన్సూలేటర్ బిగించడం వలన ఆ సపోర్ట్‌వైర్ ప్రభాకర్ మోకాళ్లకు తగలడంతో కరెంట్ షాక్ కొట్టడంతో మృతి చెందాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తన కొడుకు మృతి చెందాడని లింగయ్య ఎస్ఐ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## విజయ సంకల్ప యాత్ర విజయవంతం కోసం వాల్ పోస్టర్లు విడుదల



పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం విజయ సంకల్ప యాత్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వినోద్‌రావు తాండ్ర యాత్ర విజయవంతం కావడం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యాత్ర ఇంఛార్జి తిరుపతిరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ల వీరరాజు, జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా, పెనుబల్లి మండల ప్రధాన కార్యదర్శి ఒరుగంటిరాము, ఎస్సీ మోర్చా పెనుబల్లి మండల అధ్యక్షులు పీర్ల మహేష్, ఉపాధ్యక్షులు గోదా శ్రీనివాసరావు, రేగళ్ల వెంకటేశ్వర్లు, మల్లెల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంగిడి ప్రాజెక్ట్ భూసేకరణలో రావాల్సిన నష్టపరిహారం ఇప్పించాలి

కల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం నందు నిర్మించిన పంగిడి ప్రాజెక్ట్ యందు జరిగిన భూసేకరణలో వాస్తవంగా భూములను కోల్పోయిన వారి పేర్లు చాలా మందిని అవార్డు లిస్టులో లేకపోవడంతో తాము కోల్పోయిన భూములకు నష్టపరిహారం రాదేమో అని ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా పంగిడి ప్రాజెక్టు యందు భూములను నష్టపోయిన వారిలో గుగులోత్ సుక్య, గుగులోత్ నాగేశ్వరరావు, దిరిశాల అచ్చమ్మ, గుగులోత్ రాము, గుగులోత్ భద్రు, భూక్యా కోసినా, భూక్యా దంజా, భూక్యా భద్రు, భూక్యా రత్నా, నాణెంకాల వీరభద్రమ్మ అనువార్లు తమ సుమారు 30 ఎకరాల వ్యవసాయ భూమిలో పంగిడి చెరువు నిర్మాణం మరియు ముంపులో కోల్పోవడం జరిగింది.

పంగిడి చెరువు నిర్మాణంలో వీరి వ్యవసాయ భూమే ప్రముఖ భాగం. కానీ వీరి పేర్లు ఎవరివీ కూడా భూములు కోల్పోయిన వారి లిస్టులో లేకపోవడం గమనార్హం. పైన తెలిపిన 10 మంది మాత్రమే గాక, పలువురు భూములను కోల్పోయిన రైతులు తమ భూములను నష్టపోయినా కూడా తమ పేర్లు అవార్డు లిస్టులో చేర్చవల్సిందిగా కోరుతూ తమ విన్నపాలను కల్లూరు మండల తహశీల్దార్‌కి సమర్పించారు. కనుక సమగ్ర విచారణ జరిపించి వాస్తవంగా భూములను కోల్పోయిన వారికి మాత్రమే ఇప్పటి మార్కెట్ విలువ ప్రకారం పంగిడి ప్రాజెక్ట్ భూసేకరణలో రావాల్సిన నష్టపరిహారం ఇప్పించాలని స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌ను కోరుతున్నారు.

## బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న దేశ వ్యాప్త ఎన్నికల్లో మూడవ సారి మోడీ సర్కారుతో కమలం జెండాలతో విజయ దుందుభి మోగించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్ర నేడు రామగుండం నియోజక వర్గానికి చేరుకోనుందని బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి తెలిపారు.

ముఖ్య అతిథులుగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, ముథోల్ శాసన సభ్యులు రామారావుపటేల్ రానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, యాత్ర సహ ప్రముఖ్ రావుల రాంనాథ్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు.




## డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు తల్లాడ మండలంలో ఉన్న ఆటో, టాటా ఏసి, వ్యాన్ డ్రైవర్లు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని తల్లాడ ఎస్సై బి. కొండలరావు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వాహన డ్రైవర్లు వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలని, కండీషన్‌తో ఉన్న వాహనాన్ని మాత్రమే నడపాలని, ఆటో డ్రైవర్లు సామర్థ్యానికి మించి ప్రజలను ఎక్కించుకోరాదని, డ్రైవర్‌కు పక్కన అటు, ఇటు ఎవరిని కూర్చోబెట్టుకూడదని, పెద్ద పెద్ద సౌండ్లు పెట్టి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై పేర్కొన్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన నాయకులు



తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పటల్ నుంచి ఇంటికి వచ్చిన మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని శుక్రవారం పలువురు నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, యల్లంకి వెంకటేశ్వరరావు, మారెళ్ళ మల్లిఖార్జున్‌రావు, తాళ్ళ జోసెఫ్, పొన్నం కృష్ణయ్య , దుగ్గినేని గోపయ్య, మారెళ్ళ వెంకటయ్య, పూనాటి సత్యమయ్య, నున్నా సందీపులు, తాళ్ళ వెంకటేశ్వర్లు, పసుమర్తి పుల్లయ్య, బేగ్, నాగుల్‌మీరా, మల్లిడి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు బీమా భరోసా

### - రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన సండ్ర



పెనుబల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ భరోసానిస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొమ్మెరబోయిన పూర్ణచంద్రరావు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతిచెందగా వారి కుటుంబాన్ని సండ్ర పరామర్శించి, వారికి సభ్యత్వం ఉందని తెలుసుకుని దరఖాస్తులను పార్టీ ఆఫీస్‌కు పంపగా మృతుని భార్య నందిని పేరుతో మంజూరైన రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును స్వయంగా కార్యకర్త ఇంటికి వెళ్ళి సండ్ర అందజేశారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల లక్ష్మణరావు, సర్పంచ్ దొడ్డపనేని శ్రీదేవి రవి, ఎంపిటిసి పోతురాజు వెంకటేశ్వరరావు, నూనె బాబూరావు, చిలుకూరి బాబు, కూరపాటి సీతారాములు, అద్దంకి ప్రసాద్, అశోక్, కర్రి సత్యనారాయణ, కొప్పుల గోవిందరావు, కర్నాటి భద్రారెడ్డి, నరుకుళ్ళ రాధాకృష్ణ, చంటి, వెంకి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఎంపిడివో కార్యాలయాన్ని ఆకస్మీకంగా సందర్శించిన జడ్‌పి సిఇవో



కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఖమ్మం జడ్పీ సీఈవో వినోద్ శుక్రవారం ఆకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగారికార్డులు, రిజిష్టర్లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకం ను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కూలీలభాగస్వామ్యాన్ని ఘననీయంగా పెంచాలని కోరారు. కూలీలకు చేతినిండా పని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. రవీందర్, కార్యాలయ సిబ్బంది మైలవరపు సాంబశివరావు, ఐల వెంకట సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై పురుగు మందుల డీలర్లు అవగాహన అలవర్చుకోవాలి





కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై పురుగు మందుల డీలర్లు సంపూర్ణ అవగాహన అలవర్చుకోవాలని ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. శ్రీనివాసరావు, కామేపల్లి మండల వ్యవసాయ శాఖాధికారి బి. తారాదేవి కోరారు. కామేపల్లి రైతు వేదికలో మండల పురుగుమందుల డీలర్లకు ఓఎల్‌ఎంఎస్ సిస్టం లో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పై శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించి డీలర్లకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పురుగు మందుల డీలర్లు తప్పనిసరిగా ఓఎల్‌ఎంఎస్ పోర్టల్ లో ఫెస్టిసైడ్స్ డీలర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు అవ్వాలని, దానికి సంబంధించిన ప్రక్రియ నమోదుచేయు కార్యక్రమం గురించి డీలర్లకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు బి. జగదీశ్వర్, బి. సుకన్య, పురుగు మందుల డీలర్లు కిషోర్, భూక్యా శ్రీనునాయక్, వేలాద్రి, సురేష్, వెకంటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ దిగ్భ్రాంతి

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:



కంటోన్మెంట్ యువ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గతేడాది ఫిబ్రవరిలో కంటోన్మెంట్ సీనియర్ ఎమ్మెల్యే అయిన తన తండ్రి సాయన్న మృతి నుండి ఇంకా కోలుకోక ముందే, ప్రజాసేవలో ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ కంటోన్మెంట్ ప్రజల మన్ననలు పొందిన యువ ఎమ్మెల్యే లాస్య నందిత ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమన్నారు. ఆమె మరణం కంటోన్మెంట్ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.



## మోడీ ప్రభుత్వానికి ఓటమి తప్పదు....




కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ శుక్రవారం కామేపల్లి మండలం ముచ్చర్లలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... రైతులపై కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం విచక్షణ లేకుండా కాల్పులు జరిపారని, రానున్న ఎన్నికలలో బీజేపీకి ఓటమి తప్పదన్నారు. రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామేపల్లి సబ్ డివిజన్ కమిటీ నాయకులు కోలా అప్పారావు, కోలా దర్గయ్య, తూము పిచ్చయ్య, రైతు సంఘం నాయకులు బొడ్డుపల్లి బిక్షం, లింగం పుల్లయ్య, గుండగాని జనార్ధన్, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:




పీసీసీ (సీపీఐ ఎంఎల్) (సీపీఐ ఎంఎల్) ఆర్ఐ (సీపీఐ ఎంఎల్) ప్రజాపంథా విప్లవ పార్టీలు విలీనమై సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ పార్టీగా ఏర్పడుతున్న సందర్భంగా మార్చి 3,4,5వ తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాపంథా సంయుక్త మండలాల కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి మండల వ్యాప్తంగా పలుచోట్ల గోడ రాతలు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి తేలు రాకేష్ శుక్రవారం రాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశ కమ్యూనిస్టు చరిత్రలో కమ్యూనిస్టులు చీలిపోవడమే చూసామన్నారు. కానీ నేడు దానికి భిన్నంగా ఈ దేశంలో గురుతర బాధ్యత కలిగిన 3 విప్లవ పార్టీలు సంవత్సరం కాలం పాటు చర్చించుకుని కార్యక్రమం, పంద, నిబంధనవళి చర్చించుకుని ఒకే అభిప్రాయం కలిగిన ఈ 3పార్టీలు భారతదేశంలో విప్లవ పంధా విజయవంతానికి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్‌గా ఏర్పడి జాతీయ యూనిటీ మహాసభను నిర్వహించుకొనుటకు మార్చి 3,4,5వ తేదీలలో మహాసభలు జరుపుతున్నామని తెలిపారు. భారీ ప్రదర్శన, బహిరంగ సభలో జిల్లాలోని విప్లవ అభిమానులు, ప్రజలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రిటైర్డ్ ఎమ్మార్వో నున్నా నరసింహారావుకు నివాళులు అర్పించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:

శుక్రవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల గుట్టల బజార్ వాసి, రిటైర్డ్ ఎమ్మార్వో నున్నా నరసింహారావు గుండెనొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ వారి స్వగృహం గుట్టల బజార్ నందు వారి పార్ధివదేహాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించారు. దూర బంధువులు రావాల్సిన కారణంగా అంత్యక్రియలు శనివారం జరుపబడునని కుమారుడు నున్నా శ్రీకాంత్ తెలిపారు. మేయర్‌తో పాటు నున్నా మాధవరావు, సత్యనారాయణ, తాళ్లూరి జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## హస్పిటల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ప్రభుత్వ కమ్యునిటి హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి) నందు పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి సిహెచ్‌సి హస్పిటల్ కార్మికులకు సంభందించి పలసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ఆధ్వర్యంలో హస్పిటల్ కార్మికులు ప్రభుత్వ హస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంగళకు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ గత మూడు నెలలుగా హస్పిటల్ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, నెలకు నాలుగు సెలవులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు అనుభంద హస్పిటల్ కార్మిక సంఘం నాయకులు ఎల్. హీరాలాల్, జి. ఆనంద్, ఎస్‌కే. సైదావలి, జే. సుజాత, కమలమ్మ, పి. వీరకుమారి, బి. కౌసల్య, పగిడికత్తుల శ్రీలత, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహాభోగ్ భండారో సద్భావన్ సభను విజయవంతం చేయండి




కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ, జయంతి వేడుకలలో భాగంగా కామేపల్లి రైతు వేదికలో శనివారం ఉదయం 9గంటలకు మహాభోగ్ భండారో సద్భావన్ సభ నిర్వహిస్తున్నట్లు కామేపల్లి మండల సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, ఉపాధ్యక్షులు బానోతు ఉపేందర్‌నాయక్, గౌరవాధ్యక్షులు బోడ మంగ్యాజీనాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్, మాజీ సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, అజ్మీర రాందాస్ నాయక్, భూక్యా శ్రీను నాయక్, ఆంగోత్ రమేష్ శుక్రవారం తెలిపారు. సభ విజయవంతం కోరుతూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎంపిడివో జి. రవీందర్, తహాశీల్ధార్ సిహెచ్ సుధాకర్‌లను కలిసి సభకు ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు తేజావత్ బెల్లయ్యనాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీపీ బానోత్ సునీత, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ తదితరులు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మండల పరిధిలోని ప్రజాప్రదినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, గిరిజనులు, మహిళలు, యువజనులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌పీహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిభాయ్, బానోత్ దేవిలాల్‌నాయక్, ఆంగోత్ రమ్య, అజ్మీరభద్రు నాయక్, భూక్యా సీతారాములు, జర్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు శుభవార్త !

## వార్త కథనాలకు ప్రభుత్వ స్పందన





GOVERNMENT OF TELANGANA
HEALTH MEDICAL & FAMILY WELFARE (C1) DEPARTMENT

Memo No. 326/C1/2024-1 Dated 23-02-2024

Sub: HM&FW Dept – Unfilled admissions into the B.Sc Nursing course for the academic year 2023-24- Permission – Accorded.

Ref: From the Registrar, KNRUHS, Warangal Lr No: 0651/KNRUHS / ACAD/ Paramedical Dt. 25.01.2024.

1. Attention is invited to the reference cited.

2. Registrar, KNRUHS is hereby permitted to take up the unfilled admissions into the B.Sc. Nursing Course in both Convener and Management Quotas for the academic year 2023-24 on the same lines of academic years 2022-23 i.e. admission into B.Sc. Nursing course shall be based on the merit list of 10+2 or the entrance examination whichever is feasible for the University since the students are not fully aware of the applicability of NEET/EAMCET for B.Sc.Nursing admissions.

3. Therefore she is requested to take necessary action accordingly.

Dr.CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To,
Registrar, KNRUHS, Warangal
Copy to,
PS to Hon'ble Minister (HM&FW)
PS to Secretary (HM&FW)

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

**-ఎట్టకేలకు కొలిక్కివచ్చిన నర్సింగ్ విద్యార్థుల సీట్ల భర్తీ**

**-భర్తీల నిబంధనలను సడలించిన రాష్ట్ర ప్రభుత్వం**

**-ఊపిరి పీల్చుకున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులు**

**-గ్రామీణ, ప్రాంతీయ, పేద విద్యార్థులకు ప్రభుత్వ సహకారం**

**-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి విద్యార్థుల ధన్యవాదాల వెల్లువ**

ప్రభాతవార్త ప్రతినిధి, భద్రాద్రికొత్తగూడెం :

బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చెవులు మారుమ్రోగేలా తీపి కబురు చెప్పింది. విద్యార్థుల మొర విన్న ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వివరాలలోకి వెళితే .. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలలో 6500 మంది విద్యార్థులు కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ పరిధిలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తుతున్నారు. ఈ సంవత్సరం కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ నిబంధనలు మార్చుట వలన 2వేలు సీట్లు భర్తీ కాలేదు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ 06 నవంబర్ 2023న బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ నిబంధనలు సడలించి విద్యార్థుల సంక్షేమం కొరకు ఎంసెట్/ నీట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. దీని ద్వారా భర్తీ కానీ సీట్లను నింపమని ఆదేశాలు జారీ చేశారు. కానీ కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ పై మార్గదర్శకాలను పాటించలేదు. కన్వీనర్ క్యాటగిరీ వారికి ఎంసెట్ అర్హతను, మేనేజ్మెంట్ క్యాటగిరీ వారికి నీట్ అర్హత ఉన్నవారికే ప్రవేశం కల్పిస్తూ ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఆదేశాలను మార్చారు. తెలంగాణలో ఎక్కువ మంది విద్యార్థులు నర్సింగ్ కోర్స్‌లో చేరేవారే. వీరు గ్రామీణ ప్రాంతం, బలహీన వర్గాలకు చెందినవారు. నీట్ అర్హత కలిగిన విద్యార్థులు అందుబాటులో లేనందున సీట్లు భర్తీ కాలేదు. తెలంగాణ విద్యార్థులు ఆరోగ్య శాఖ మంత్రిని జోక్యం చేసుకొని న్యాయం చేయాలని అభ్యర్థించగా వారు నేడు పై ఆదేశాలను సడలిస్తూ భర్తీ కానీ బీఎస్సీ నర్సింగ్ సీట్లను కన్వీనర్ క్యాటగిరీ/మేనేజ్మెంట్ క్యాటగిరీ సీట్ల ప్రవేశంకు ఒకే రకమైన విధానమును కల్పిస్తూ, ఎసెంట్/నీట్ పరీక్షను రాసిన వారికి, అదేవిధంగా పూర్వపు విధానం ప్రకారం ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశ అర్హత కల్పిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రార్ కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ నిబంధనల ప్రకారం బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలు చేయాలని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజా నర్సింహా చొరవతో పేద విద్యార్థుల మీద దయ హృదయం వలన ఈ ఆదేశాలను ప్రభుత్వం జారీ చేయడం హర్షించదగ్గ అంశం. ఈ చర్య వలన రాష్ట్రంలోని పేద, గ్రామీణ, బలహీన వర్గ ప్రాంతీయ దాదాపు 2వేల మంది విద్యార్థులకు న్యాయం జరిగిందని, ఒక విద్య సంవత్సరం కోల్పోకుండా కాపాడిందని తెలియజేస్తూ ఆరోగ్యశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



# వనదేవతలను దర్శించుకున్న భక్తులు

**- మణుగూరు మండల తోగ్గూడెంలో కిక్కిరిసిన భక్త జనం**

**- మాజీ ఎమ్మెల్యే రేగా ప్రత్యేక పూజలు**

**- ఈనెల 24న తిరిగి వనప్రవేశం**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23ః



మండలంలోని తోగ్గూడెం గ్రామం వద్ద మినీ మేడారం ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలు సమ్మక్క-సారలమ్మ జాతరకు శుక్రవారం భక్త జనం అధిక సంఖ్యలో తరలిరావడంతో కిక్కిరి సిపోయింది. వన దేవతలు సమ్మక్క-సారలమ్మలు గద్దెలపై కొలువు తీరడంతో భక్తులు దర్శించుకుని భక్తులు నిలువెత్తు బంగారం, పసుపు కుంకుమలు చెల్లించుకున్నారు. పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించిన భక్తులు రథంగుట్ట అడవిలో వంటలు చేసుకున్నారు. అడవి తల్లులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుండటంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు కల్పించారు. ఈనెల 24న తిరిగి వనదేవతలు వనప్రవేశం చేయనున్నారు. మణుగూరు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. తరలి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సీఐ ఎస్. సతీష్‌కుమార్. ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**- వైద్యులు, సిబ్బంది తీరుపై కలెక్టర్ ఆగ్రహం**

**- ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగేలా సేవలు ఉండాలి**

**- ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 – ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగై వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ ఆస్పత్రిలో కలియతిరుగుతూ వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో తొలుత ఎమర్జెన్సీ వార్డును సందర్శించారు. అక్కడి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు సరిగానగ అందుతున్నాయా లేదా, మందులు ఇస్తున్నారా ఎన్ని రోజులు నుంచి ఆస్పత్రిలో ఉన్నారు, ఇలాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డుల్లో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ రోగులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రులకు పేదవారు వస్తారని, మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు వినియోగించుకునేలా చూడాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నూరుశాతం ఉండాలని, ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. విధుల పట్ల అసత్వం వహించిన వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, ఆస్పత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఆర్ఎంవో జీజీహెచ్ డాక్టర్ పుష్పలత, ఆర్ఎంవో ఎంసీహెచ్ రామవరం డాక్టర్ వీరబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేందర్, ఆస్పత్రి అన్ని విబాగాల మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో కూరగాయల సాగు... రైతులకు లాభదాయకం

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 – ప్రభాతవార్త:



వేసవిలో కూరగాయల సాగు రైతులకు లాభదాయకం అని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖాధికారి జినుగు మరియన్న అన్నారు. జిల్లాలోని టేకులపల్లి, ఇల్లెందు, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ తదితర మండలాల్లో పర్యటించి వేసవిలో కూరగాయల సాగు చేపట్టి రైతులు లాభం పొందాలని కోరారు. జిల్లాలో 10,500 ఎకరాల్లో కూరగాయల సాగు రైతులు చేస్తున్నారని, ప్రస్తుత ఫిబ్రవరి, మార్చి నెలలో వంగ, గోరుచిక్కుడు, బెండ, దోస, సొర, ఆకుకూరలు, కొత్తిమీర, పుదీనా తదితర కూరగాయల సాగు వల్ల లాభం కలుగుతుందని అన్నారు. కూరగాయల సాగులో రైతులు తీసుకోవాల్సిన సాంకేతిక సూచనలు, సలహాలను జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. రైతలు ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలైన టమాట, మిర్చి, బీర, వంగ, గోరుచి క్కుడు, బెండ, ఆకుకూరలు, కొత్తిమీర, పుదీనా తదితర పంటలతో సాగు లాభదాయకంగా ఉంటుందని, వాటితో పాటు ఆధునిక పద్ధతులు అయిన ఎత్తైన మడులు, బిందుసేద్యం, మల్చింగ్ విధానం, సేంద్రీయ పద్ధతులను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.